తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
09 ఆగష్టు 2026
పేజీలు : 8

## వీబీజీ రామ్ జీ ద్వారా నీటి సంరక్షణ పనులను

# పెద్ద ఎత్తున చేపట్టాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



**భూగర్భ జలాల పెంపే తెలంగాణ జలసిరి కార్యక్రమం ప్రధాన లక్ష్యం**

**పెద్దపల్లి,ఆగస్టు 08(జనంసాక్షి) :**
గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలను పెంపొందించేందుకు తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, (వీబీజీ రామ్ జీ) పథకం ద్వారా నీటి సంరక్షణ నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో లితెలంగాణ జలసిరి కార్యక్రమం అమలుపైలి సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.గ్రామాల్లో చేపట్టాల్సిన నీటి సంరక్షణ పనుల పురోగతి, పంట కుంటలు,ఇంకుడు గుంతలు,సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణంపై అధికారులకు పలు దిశానిర్దేశాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వీబీజీ రామ్ జీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.గ్రామాల్లో ప్రతిపాదించిన వ్యక్తిగత ఇంకుడు గుంతలు, సామూహిక ఇంకుడు గుంతలు, పంట కుంటల నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంభించి,నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పంట కుంటలు రైతులకు సాగునీటి అందుబాటును మెరుగుపరచడంతో పాటు వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రతి గ్రామంలో అవసరమైన నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, పనుల నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.పంట కుంటల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు విస్తృతంగా వివరించి, అధిక సంఖ్యలో రైతులు స్వచ్ఛందంగా నిర్మాణానికి ముందుకు వచ్చేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. నీటి సంరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించి, ప్రతి గ్రామాన్ని జలసిరి లక్ష్యాల సాధనలో భాగస్వామిగా చేయాలని సూచించారు.నీటి సంరక్షణ పనుల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తూ లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ.కాళిందిని,జిల్లా లోని అందరూ ఎం.పి.డి.ఓ.లు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



**తిమ్మాపూర్ గ్రామంలో గడ్డి మందు స్ప్రే చేసిన ఉపసర్పంచ్‌ను అభినందించిన గ్రామస్తులు**

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 08, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన గడ్డిని నిర్మూలించడానికి ఉపసర్పంచ్ జజ్జరి దేవేందర్ శనివారం గడ్డి మందు స్ప్రే చేశారు. ఉపసర్పంచ్ దేవేందర్ తన భూజానికి పంపును వేసుకొని గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్లతో కలిసి గడ్డి మందు స్ప్రే చేయడంతో గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేందర్‌తో వార్డు సభ్యులు గోపాల్, ప్రకాశ్, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండగ మహోత్సవం

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 08, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తెలంగాణ సాంస్కృతిక గౌరవాన్ని బోనాల పండగ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల నుండి గ్రామ సర్పంచ్ మాదాసు స్రవంతి బాబు, ఉపసర్పంచ్ మందాటి బాబు, పాలకవర్గం వెంటరాగా శివసత్తుల పూనకాలు పోతరాజుల విన్యాసాలు చేస్తూ తరలిరాగా పాఠశాల బాల బాలికలు, ఉపాధ్యాయ బృందం కలిసి బోనాల మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని గ్రామసర్పంచ్ మాదాసు స్రవంతి బాబు అభినందించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు విష్ణు, అశోక్, దేవదాస్, లావణ్య, కృష్ణకుమారి, యమున పాల్గొన్నారు.

## వరుస చోరీలకు పాల్పడిన నిందితుడు అరెస్ట్

**మంథని, ఆగస్టు 8 (జనంసాక్షి):**
తాళం వేసి ఉన్న ఇళ్లను పగటిపూట రెక్కీ చేసి, రాత్రివేళ తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని రామగిరి పోలీసులు అరెస్ట్ చేశారు.గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న వనం రాము (36)ను గుర్తించారు.పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకుని తనిఖీ చేయగా అతని వద్ద బటన్ కత్తి లభించింది.విచారణలో గతంలో పలు ప్రాంతాల్లో తాళం వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.జగిత్యాల జిల్లా తారక రామనగర్‌కు చెందిన రాము తన భార్య కవితతో పాటు మరో ముగ్గురితో కలిసి చోరీలకు పాల్పడేవాడని వెల్లడించారు.పగటిపూట గ్రామాల్లో తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రివేళ చోరీలు చేసేవారని తెలిపారు.2025 అక్టోబర్‌లో కల్వచర్ల, ఓడేడు ప్రాంతాల్లో బంగారు ఆభరణాలు, నగదు చోరీ చేసినట్లు పేర్కొన్నారు.ముత్తారం, ధర్మారం, పత్తిపాక, రత్నాపురం, జూలపల్లి ప్రాంతాల్లోనూ వరుస చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలింది.చోరీ చేసిన బంగారు ఆభరణాల్లో కొన్నింటిని జగిత్యాలలో తాకట్టు పెట్టి, మరికొన్నింటిని విక్రయించినట్లు నిందితుడు తెలిపాడు.చోరీ సొమ్ములో కొంత భాగాన్ని సహచరులకు ఇచ్చి, మిగిలిన మొత్తాన్ని వ్యక్తిగత ఖర్చులకు వినియోగించినట్లు వెల్లడించాడు.గతంలోనూ రాయికల్, జగిత్యాల ప్రాంతాల్లో చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తూ, చోరీ చేసిన ఆస్తి రికవరీకి చర్యలు చేపడుతున్నారు.ఇతర నిందితుల పాత్రపైనా దర్యాప్తు కొనసాగుతోందని ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు.నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మంథని సీఐ బి.స్వామి, ఎస్సై టి.శ్రీనివాస్‌తో పాటు సిబ్బందిని ఏసీపీ అభినందించారు.






## కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ భవేష్ మిశ్రా**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 08 జనంసాక్షి :**
కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేయడం జరిగిందని కలెక్టర్ భవేష్ మిశ్రా వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను చేపట్టి ముసాయిదా జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. జిల్లాలో 1565 పోలింగ్ కేంద్రాలు కొనసాగుతుండగా, హేతుబద్ధీకరణ చేసిన మీదట వాటి సంఖ్య 1591 కి చేరిందని తెలిపారు. ఓటర్ల సంఖ్య, ఇతర అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 28 పోలింగ్ కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేయాలని, బాన్సువాడ సెగ్మెంట్ పరిధిలోని రెండు పోలింగ్ కేంద్రాలను తొలగించాలని ముసాయిదా జాబితాలో ప్రతిపాదించడం జరిగిందన్నారు. కొత్త పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించిన వాటిలో ఆర్మూర్ నియోజకవర్గం 12, బోధన్ లో 9, బాన్సువాడలో 1, నిజామాబాద్ రూరల్, బాల్కొండ నియోజకవర్గాలలో 3 చొప్పున ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలు పురోగతి గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్, బాన్సువాడ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రవీందర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఎంపీ సురేష్ షెట్కర్ జన్మదిన వేడుకలు



**కామారెడ్డి ప్రతినిధి (జనం సాక్షి) ఆగష్టు 07:**
కామారెడ్డి: జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ 66వ జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని పలు నియోజకవర్గాలు, మండలాలు, సంబరాలు కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ, వర్ని, కోటగిరి, నిజాంసాగర్, గాంధారి తదితర ప్రాంతాల్లో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా ప్రభుత్వ దవాఖానాల్లో పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఢిల్లీ వెళ్ళి శుభాకాంక్షలు పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న కారణంగా ఎంపీ సురేష్ షెట్కర్ ఢిల్లీలో ఉన్నారు. అయినప్పటికీ జిల్లా నుండి పలువురు నాయకులు, అభిమానులు నేరుగా ఢిల్లీకి వెళ్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కర్ జిల్లాలోని ప్రతి కార్యకర్తకు, ప్రతి అభిమానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రభుత్వ పిఏ రేపని భాస్కర్ ఫోన్ ద్వారా తెలియజేశారు.

# ఆడబిడ్డకు అండగా కళ్యాణ లక్ష్మి

◆ విద్యుత్ షాక్ తో మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.5 లక్షలు సాయం

◆ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు



పెద్దపల్లి/జూలపల్లి,ఆగస్టు 08(జనంసాక్షి) : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం జూలపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రోజున మండలంలోని పలు గ్రామాలకు సంబందించిన 27 మంది లబ్ధిదారులకు రూ 27,03,132/- లక్షల రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను స్థానిక అధికారులు మరియు నాయకులతో కలిసి పంపిణి చేసిన గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.తదుపరి జూలపల్లి మండలం, పెద్దాపూర్ గ్రామానికి చెందిన సావనపల్లి రాజ్ కుమార్ గారు విద్యుత్ ప్రమాదవశాత్తు మరణించడంతో రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో విద్యుత్ శాఖ ద్వారా రూ 5,00,000/- లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలపల్లి మండల అభివృద్ధికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని జూలపల్లి అంటే మాకు ప్రముఖ ప్రాధాన్యం అని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయి బాధ్యత వహించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో జూలపల్లి మండలం మాకు రాజకీయంగా ప్రాముఖ్యతను సాధించిందని మండలంలో సాగునీటి విషయంలో ఎలాంటి రాజీ లేకుండా రైతన్నలకు ప్రయోజనం కలిగే విధానంగా చర్యలు తీసుకుంటామని మండలంలో ఉన్న కాలువల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచనలు చేశారు. జూలపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఏమైనా మిగతా అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలను స్థానిక సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులు మా దృష్టికి తీసుకురావాలని వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్థానిక తహసీల్దార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్ మరియు పలు గ్రామాల సర్పంచ్లు,పలు శాఖల అధికారులు,మహిళలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నామస్మరణతో మార్మోగిన సుల్తానాబాద్

- శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీరామ హృదయ కలశానికి ఘన స్వాగతం

- భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన.. ఇంటింటికీ శ్రీరామ హృదయ కలశం



**సుల్తానాబాద్,ఆగస్టు 08(జనంసాక్షి) :** పరమపూజ్య శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామివారి దివ్య సంకల్పంతో, ముచ్చింతల్‌లోని శ్రీరామానుజ సహస్రాబ్ది సమతా విగ్రహ క్షేత్రం నుంచి పంపిన శ్రీరామ హృదయ కలశానికి సుల్తానాబాద్‌లో భక్తిశ్రద్ధలతో ఘన స్వాగతం లభించింది.సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు,మహిళలు, యువత, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయం నుంచి గ్రంథాలయం, పాత జెండా చౌరస్తా,శివాలయం, మున్సిపల్ కార్యాలయ చౌరస్తా మీదుగా శ్రీరామ హృదయ కలశంతో నగర సంకీర్తన నిర్వహించారు.భక్తుల శ్రీరామ నామస్మరణ, భజనలు, భక్తి పాటలతో సుల్తానాబాద్ వీధులన్నీ ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి.అనంతరం శ్రీరామ హృదయ కలశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లగా మహిళలు, భక్తులు “శ్రీరామ... శ్రీరామ...” అంటూ ఐదుసార్లు శ్రీరామ నామాన్ని జపించి బియ్యం గింజలను కలశంలో సమర్పించారు.కుటుంబ క్షేమం,సమాజ శాంతి,ప్రజల సౌభాగ్యం, ప్రకృతి వైపరీత్యాల నివారణ కోసం చిన్న జీయర్ స్వామివారు చేపట్టిన ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమానికి సుల్తానాబాద్ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఆధ్యాత్మిక చైతన్యానికి శ్రీరామ హృదయ కలశం.ఈ సందర్భంగా కార్యక్రమ కన్వీనర్ సాదుల సుగుణాకర్, సునీత మాట్లాడుతూ, శ్రీరామ హృదయ కలశ నగర సంకీర్తనతో పాటు ఇంటింటా ఆధ్యాత్మిక సంఘాల ఏర్పాటు, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు సమర్పించిన బియ్యం గింజలతో కూడిన శ్రీరామ హృదయ కలశాలను చిన్న జీయర్ స్వామివారు స్వయంగా శ్రీరామచంద్రునికి అభిషేకం చేయనున్నారని తెలిపారు.అలాగే భక్తుల కోరికలు, ప్రార్థనలను శ్రీరాముని సన్నిధిలో సమర్పించి, అందరికీ ఆయురా రోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి, సుభిక్షాలు కలగాలని ప్రార్థనలు నిర్వహించనున్నట్లు సుగుణాకర్ వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములై శ్రీరామ నామస్మరణతో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత, జిల్లా ప్రతినిధులు జువ్వాడి భాస్కరరావు, సుజాత,రాజు, అర్చకులు వినయ్ త్రిపాఠి, బిట్టు, కొల్లూరి జనార్ధన్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, వోల్లాల రాజు, తిరుపతి రెడ్డి, భగవాన్,బండి రాము,ఎరవెల్లి శైలజ,బూరుగు సత్యం,పవన్,సురేష్ తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు,యువత,గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవాణిలోఘనంగా బోనాలు, గోరింటాకు సంబరాలు

**సుల్తానాబాద్,ఆగస్టు 08(జనంసాక్షి) :**





పట్టణంలోని శ్రీవాణి జూనియర్ డిగ్రీ ,పిజి కళాశాలలో శనివారం బోనాలు గోరింటాకు సంబరాలు, రేకులపల్లి శశాంక ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సంబరాల్లో విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థినులు రంగురంగుల దుస్తులు ధరించి, బోనాలను అలంకరించి సంప్రదాయబద్ధంగా అమ్మవారికి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు జానపద నృత్యాలు, పాటలతో అలరించాయి.గోరింటాకు సంబరాల్లో భాగంగా విద్యార్థినులు ఒకరి చేతికి ఒకరు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. వివిధ రకాల డిజైన్లతో చేతులను అలంకరించుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం చాలా ముఖ్యమన్నారు.ఇటువంటి వేడుకలు విద్యార్థులలో సాంస్కృతిక స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బండారి కమలాకర్ ,బాలసాని శ్రీనివాస్,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి

## - ఆరవ వార్డు కౌన్సిలర్ భా కంసాయికిరణ్



**సుల్తానాబాద్,ఆగస్టు 08(జనంసాక్షి) :** ఎనిమిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల తండ్రికి ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉంటే, సంవత్సరానికి 4,500,ల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆరవ వార్డు కౌన్సిలర్ భాకంసాయికిరణ్ తెలిపారు. ఆరవ వార్డు ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాల కొరకు 7842948429, సెల్ నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని సాయి కిరణ్ కోరారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ఐపీఎస్ విద్యార్థి సత్తా

## - స్టాండింగ్ లాంగ్‌జంప్‌లో మోహన్స్‌రావుకు కాంస్యం

**సుల్తానాబాద్,ఆగస్టు 08(జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి జె. మోహన్స్‌రావు ప్రతిభ చాటాడు. హనుమకొండలో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ తెలంగాణ కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-6 బాలుర స్టాండింగ్ లాంగ్‌జంప్ విభాగంలో పాల్గొని కాంస్య పతకం సాధించాడు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీపడి మోహన్స్‌రావు పతకం సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో పతకం సాధించిన మోహన్స్‌రావును పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారికి నాణ్యమైన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ, సాధనతో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మోహన్స్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు.మోహన్స్‌రావుకు శిక్షణ అందించిన కోచ్ సత్యనారాయణను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.విద్యార్థి విజయానికి కృషి చేసిన కోచ్ సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత,మేనేజర్ శివ,పీఈటీ లు సతీష్,జ్యోతి,తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## పింఛన్ల కోసం కౌన్సిలర్లు వార్డు బాట



**సుల్తానాబాద్,ఆగస్టు 08(జనంసాక్షి):** ప్రభుత్వం నూతనంగా వితంతువు,ఒంటరి మహిళ,వృద్ధాప్య, వికలాంగులు,గీత నేత, కార్మికుల కు పింఛన్లు ఆగస్టు 15 నుండి ఇవ్వనున్నట్లు ప్రకటించడంతో, మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ తొ ర్రికొండ ప్రభాకర్, 11వ వార్డు కౌన్సిలర్ కలువల శంకరమ్మ ఓదెలు తదితరులు వార్డు బాట పట్టి పింఛన్లు గుర్తించే పనిలో నిమగ్నం అయ్యారు.అర్హులందరిని గుర్తించి వారికి పెన్షన్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.





పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని,మయూరిరె స్టారెంట్ లో

# బిర్యానీ బండారం బట్టబయలు?

**-చికెన్‌లో దుర్వాసనతో వినియోగదారుల ఆగ్రహం**

**- జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసిన నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు**

**పెద్దపల్లి,ఆగస్టు 08 (జనంసాక్షి) :**



పెద్దపల్లి పట్టణంలోని ఓ రెస్టారెంట్‌లో ఆహార నాణ్యతపై బట్టబయలు అయింది. తాజాగా మయూరి రెస్టారెంట్‌లో వడ్డించిన చికెన్ బిర్యానీలోని చికెన్ ముక్కల నుంచి దుర్వాసన వస్తోందని ఇద్దరు వినియోగదారులు తీవ్ర ఆరోపణలు చేస్తూ హోటల్ నిర్వాహకులను నిలదీశారు.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన బుక్ లోతు రవికుమార్,నాయి కోటి నరేష్ శుక్రవారం భోజనం కోసం జిల్లా కేంద్రంలోని మయూరి రెస్టారెంట్‌కు వెళ్లి రెండు చికెన్ బిర్యానీలు ఆర్డర్ చేశారు.అయితే,బిర్యానీలో వడ్డించిన చికెన్ ముక్కల నుంచి భరించలేని దుర్వాసన రావడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.వెంటనే ఆ చికెన్ ముక్కలను కౌంటర్ వద్దకు తీసుకెళ్లి, “మీరే వాసన చూసి చెప్పండి” అంటూ హోటల్ నిర్వాహకులను ప్రశ్నించినట్లు తెలిపారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు మాత్రం స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది.జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు సమాచారం ఇచ్చినా, “వాట్సాప్‌లో ఫోటోలు పంపండి..తర్వాత చూస్తాం” అన్న సమాధానం తప్ప ఎవరూ సంఘటనా స్థలానికి వచ్చి తనిఖీలు నిర్వహించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆహార నాణ్యతపై ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు వెంటనే స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పట్టణంలోని రెస్టారెంట్లు,హోటల్స్,పై తనిఖీ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని చెప్పక తప్పదు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తూనే ఉన్నారు. ఈ ఘటనపై ఆహార భద్రతా శాఖ అధికారులు ఇప్పటికైనా జిల్లా కేంద్రంలోని అన్ని రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించి, విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించాలని పలువురు కోరుతున్నారు , చుట్టు పరిసర గ్రామాల నుంచి వివిధ పనుల నిమిత్తం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోకి రావడంతో బంధువులు స్నేహితులతో కలిసి భోజనానికి వెళ్తే రెస్టారెంట్ల నిర్వాహకులు ప్రజల ఆరోగ్యం పట్టించుకోకుండా అందిన కాడికి దోచుకొని అమాయక ప్రజల జీవితాలతో చెలగాటం తో ఇలాంటి నాణ్యతలేని బిర్యానీ తయారుచేసే నిర్వాహకులపై అధికారులు,మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

## ఎగువ మానేరు ప్రాజెక్ట్ మత్తడి దొంకే అవకాశం

### మండల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై శ్రీకాంత్..



**గంభీరావుపేట ఆగస్టు 08 జనంసాక్షి;**

గంభీరావుపేట మండల ప్రజలకు స్థానిక ఎస్సై శ్రీకాంత్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగువ మానేరు పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎగువ మానేరు ప్రాజెక్ట్ మత్తడి పైనుంచి వరద నీరు విడుదలయ్యే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో వాగు పరివాక ప్రాంత రైతులు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ వాగు వైపు వెళ్లరాదు. అలాగే వాగు దాటేందుకు ప్రయత్నించకూడదు.వాగు పరిసర ప్రాంతాల్లో పశువులను మేత కోసం అవతలి గట్టుకు తీసుకువెళ్లడం, వాగు ఒడ్డున కట్టివేయడం వంటి చర్యలు కూడా చేయరాదు. తల్లిదండ్రులు చిన్నారులను వాగుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు పాటిస్తూ తమ ప్రాణాలు, ఆస్తులను కాపాడుకోవాలని స్థానిక ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## నలంద”లో వైభవంగా “బోనాల పండుగ” సంబరాలు

### - ఆటపాటలతో అలరించిన విద్యార్థులు



**ఆర్మూర్,ఆగస్టు 8(జనంసాక్షి):**

ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద హై స్కూల్లో బోనాల పండుగ, ఫ్రెషర్స్ పార్టీ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్మూర్ చార్టెడ్ అకౌంటెంట్ ,ప్రముఖ సామాజికవేత్త ఈరవత్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అతిథిగా హాజరైన రాజశేఖర్ ముందుగా అమ్మవారి దీపం వెలిగించి కార్యక్రమాన్ని సంబరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, కులమతాలకు అతీతంగా బోనాల పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.ప్రతి ఒక్క విద్యార్థి వారి యొక్క నెగటివ్స్ తొలగించుకుని, పాజిటివ్ గా ఆలోచిస్తూ చదువులో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకోవాలని కోరారు. పిల్లల అమ్మవారి కటాక్షం అందరి పైన ఉండాలని కోరారు.ఈ బోనాల సంబరాలలో విద్యార్థులు పోతురాజు, అమ్మవారి వేషధారణలో బోనాలను అమ్మవారికి సమర్పించారు. పోతురాజులు మరియు అమ్మవారి వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బోనాల సంబరాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

### - ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్..

### - టాస్క్ ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ వెల్లడి..

అంతర్గాం, జనంసాక్షి :

పెద్దపెల్లి జిల్లా అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దంపేట గ్రామంలో డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో, ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలోని నార్కోటిక్/టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శనివారం పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు.ఈ దాడిలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ.14,730 నగదు, 52 పేకముక్కలు,6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**పట్టుబడిన నిందితుల వివరాలు:**

ఎన్ టి పి సి కి చెందిన ధర్మాజీ లక్ష్మణ్, పెద్దంపేటకు చెందిన లాయిశెట్టి మహేష్, రామగుండం కు చెందిన బంగారి నారాయణ, అంతర్గాం కు చెందిన ఆదిచర్ల శివ సాయి, పెద్దంపేటకు చెందిన మెరుగు వెంకటస్వామి, రామగుండంకు చెందిన మాచర్ల ఆకాష్, మంథని కి చెందిన ఆసర్ల మల్లేష్ పట్టుబడిన వారిలో ఉన్నారు,వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న రూ.14,730 నగదు, 52 పేకముక్కలు,6 సెల్‌ఫోన్లను తదుపరి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అంతర్గాం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడటం, నిర్వహించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## సాంప్రదాయ పూజ అన్నదాన కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి

### దుబ్బ గుమస్తా కాలనీలో శాఖాంబరి అలంకరణ మహోత్సవం, అన్నప్రసాద కార్యక్రమం

### పాల్గొన్న మేయర్ కూరగాయల ఉమారాణి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 జనం సాక్షి :**

సాంప్రదాయమైన పూజ అన్నదాన కార్యక్రమాలు సమాజంలో ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ అన్నారు. శనివారం దుబ్బ గుమస్తా కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఆషాడ మాసంలో అమ్మవారికి శాఖాంబరి అలంకరణ మహోత్సవం, అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ పవిత్ర కార్యక్రమంలో నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమంలో మేయర్ అమ్మవారికి పూజలు నిర్వహించి, శాఖాంబరి అలంకరణను దర్శించారు. ఆ తర్వాత భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసి, అందరికీ ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, సాంప్రదాయ పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, అలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని తెలిపారు. కాలనీ వాసులు సామూహికంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విజయవంతం కావడం ఆనంద దాయకమని అన్నారు.కాలనీ నివాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమ నిర్వాహకులు మేయర్ కి కృతజ్ఞతలు తెలిపారు.



## కామారెడ్డి నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8 (జనంసాక్షి ) కామారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ఖంఅూ) నూతన చైర్మన్‌గా నియమితులైన గూడెం శ్రీనివాస్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఖంఅూ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు షబ్బీర్ అలీకి గూడెం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గూడెం శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.సహకార సంఘాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో, ముఖ్యంగా రైతుల ఆర్థిక పురోగతిలో కీలక పాత్ర పోషిస్తాయని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ఖంఅూ ద్వారా రైతులకు అవసరమైన సేవలు మరింత సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.తనపై నమ్మకంతో ఖంఅూ చైర్మన్ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపిన గూడెం శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి సొసైటీ పరిధిలోని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సొసైటీ ద్వారా రైతులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు, రుణాలు, వ్యవసాయ సంబంధిత సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.గూడెం శ్రీనివాస్ రెడ్డి నూతన ఖంఅూ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడంపై కామారెడ్డి, కామారెడ్డి మండలానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే మహిళా సంఘాలు,గ్రామాల అభివృద్ధి

◆మహిళా సంఘాల కోరిక మేరకే భవన నిర్మాణానికి శంకుస్థాపన..

◆ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి ఎనలేని కృషి..

◆ బొమ్మనపల్లిలో మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు..

**చిగురుమామిడి ఆగస్టు 8 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే మహిళా సంఘాలు,గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళల అభివృద్ధి కోసం ఉచిత బస్సు పథకం,మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు,మహిళ అభివృధి కోసం ఆర్టీసీ బస్సులు కేటాయింపు,పెట్రోల్ పంపు నిర్వహణ,ఇందిర మహిళ క్యాంటీన్,500కే గ్యాస్ బండ,200యూనిట్ వరకు ఉచిత విద్యుత్తు,ఇవ్వడం అంతే కాకుండా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో రాష్ట్రంలో హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో మహిళా సాధికారతకు మహిళాభివృద్ధికి గ్రామ మహిళా సంఘాల ఆమోదంతోనే వివో భావనల ఏర్పాటు చేశారని చెప్పారు.ఎన్నడూ లేని విధంగా నాలుగు వివో భవనాలకి 46లక్షలు, గ్రామంలో పలు అభివృద్ధి కి సుమారు 3ఏళ్లలో 5కోట్ల వరకు మంజూరు చేసిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు మహిళలు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు గీకురు రవీందర్,డీసీసీ కార్యదర్శులు బడుకోలు దేవేందర్ రెడ్డి,సాంబారి బాబు,డీసీసీ మాజీ కార్యదర్శి చిటుమల్ల రవీందర్,బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కోంకట మౌనిక,జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్,గ్రామ అధ్యక్షులు మచమల్ల రమణయ్య,ప్రధాన కార్యదర్శి,మడమడకల రాజిరెడ్డి,మచమల్ల కిషోర్,యాంసాని కనకవ్వ, కొంకట బిక్షపతి,మామిడి శీను, మామిడి రమేష్,మామిడి మొగిలి,సుకోశి పద్మ, సమ్మయ్య,మచమల్ల కిషోర్,చట్ల మొగిలి,కోమిరే పరశురాములు,పులి దేవి, దరిపెల్లి సమ్మయ్య,కోమిరే రాము,చట్ల శ్రీను కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.





## దాదాపాక కొమురయ్య కుటుంబాన్ని ఆదుకున్న పురుషుల పొదుపు సంఘం

**సైదాపూర్ ఆగస్టు 8 (జనం సాక్షి)**

పురుషుల పొదుపు సమితి పరిది లోని సైదాపూర్ పూరషుల పొదుపు సంఘము లో సభ్యుడైనా గదాపాక కొమురయ్య గారు ఇటీవల మరణించిననీద్దున తనకు రావలిసిన రూ వారి నామిని భార్య సమ్మక్క సాముహిక నిది 1,2ద్వారా 70,000రూ పొదుపులు 14650రూ బోనస్ 9000రూ అభయనిది 10,000మొత్తం 103650రూ మొత్తం ఈరోజు సమితి మరియు సంఘ,,అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్ సంఘము పర్యవేక్షకులు భూపెల్లి రవీందర్ సమితి ఉపాధ్యక్షులు, ముత్యాలు ఓదెలు పాలకవర్గంకోడెం సురేష్ ధోనికన మారుతీ అనగోని శ్రీనివాస్ వేముల కిషోర్ ఖమ్మం రమేష్ పైడిపెల్లి రమేష్ బత్తుల సదానందం భూపెల్లి ఏశ్వంతు బొల్ల అజయ్ కుమార్ సమితి గణకులు అనగోని వీరన్న సంఘ గణకులు ముజ్జిగ రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు,

## ప్రగతి పాఠశాలలో ఘనంగా బోనాల సంబురాలు

### సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి..

### కల్వచర్ల పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పణ



**రామగిరి, ఆగస్టు 08 ( జనం సాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను కల్వచర్లలోని ప్రగతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. దీంతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.విద్యార్థులు భక్తిశ్రద్ధలతో బోనాలను తీసుకొని ఊరేగింపుగా కల్వచర్ల పోచమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్యం, సుఖసంతోషాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ఉన్న విశిష్టతను ప్రతిబింబించేలా విద్యార్థులు సంప్రదాయబద్ధంగా పాల్గొనడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల భక్తి, విశ్వాసాలకు ప్రతీక మాత్రమే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం పాఠశాల బాధ్యత అని పేర్కొన్నారు.పాఠశాల ఇంచార్జ్ కొప్పుల గోవర్ధన్ రావు మాట్లాడుతూ, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థుల్లో మన సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యతా భావం పెంపొందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి, భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనం సమర్పణ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.



## బొమ్మనపల్లి విస్డం హైస్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాల పండుగ సంబరాలు...

**చిగురుమామిడి ఆగస్టు 08 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆవరణంలో శనివారం ఆషాడ మాస బోనాల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ కంది సంధ్య మాట్లాడుతూ ఆషాడ మాసంలో బోనాల పండుగ జరుపుకోవడం మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబిబించేలా ఉండాలని,విద్యార్థులు నాణ్యమైన విద్యను నేర్చుకొని సమాజాబివృద్ధికి పాటుపడాలన్నారు.ప్రిన్సిపాల్ మోర సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంథని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్



**మంథని ఆగస్టు 8 (జనంసాక్షి) :** వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని మంథని పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ ఎం.రమేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు,కీలక రికార్డులు,కేసు ఫైళ్లను పరిశీలించారు. పెండింగ్ ఫిర్యాదులు, కేసులను సకాలంలో పరిష్కరించాలని, సిసి టిఎన్ఎస్ లో కేసులు, ఇతర వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన దర్యాప్తు చేపట్టి,కోర్టులతో సమన్వయంతో పనిచేస్తూ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, బాధితులకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్న ఏసీపీ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై పనిచేయాలని,నేరాల నివారణకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో మంథని సీఐ బుద్దె స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ పాల్గొన్నారు.

## అమెరికాలో హూవర్ డ్యామ్ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపుట్ట మధు




**మంథని ఆగస్టు 08, (జనంసాక్షి ) :** అమెరికా పర్యటనలో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత హూవర్ డ్యామ్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ , పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ సందర్శించారు.ఈ సందర్భంగా హూవర్ డ్యామ్ నిర్మాణం, దాని ప్రత్యేకతలు, జలవిద్యుత్ ఉత్పత్తి విధానం, నీటి నిర్వహణ వంటి అంశాలను ఆసక్తిగా పరిశీలించారు. ప్రపంచంలోనే అద్భుతమైన ఇంజినీరింగ్ నిర్మాణాల్లో ఒకటిగా పేరుగాంచిన హూవర్ డ్యామ్‌ను సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. అమెరికా పర్యటనలో భాగంగా వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ అక్కడి అభివృద్ధి, సాంకేతికత, మౌలిక వసతులను పరిశీలిస్తున్న పుట్ట మధూకర్ , రఘువీర్ సింగ్ హూవర్ డ్యామ్ వద్ద కొంత సమయం గడిపారు. ఈ సందర్భంగా హూవర్ డ్యామ్ అందాలను వీక్షిస్తూ, అక్కడి ప్రకృతి రమణీయతను ఆస్వాదించారు.

## మంథని మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం



**మంథని, ఆగస్టు 08, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ను కమాన్ పూర్ మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామంలో పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు కుందారపు బాపు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంథని మున్సిపల్ చైర్మన్ ను పద్మశాలి కండువా కప్పి మెమోటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి తో పాటు పద్మశాలి సంఘం జిల్లా నాయకులు, మండల నాయకులు, పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా వేడుకలు

**కమాన్ పూర్, ఆగస్టు 08,( జనంసాక్షి) :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కమాన్‌పూర్ మండల పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు నేత ఆధ్వర్యంలో "ఆత్మీయ సన్మాన కార్యక్రమం" శుక్రవారం రాత్రి రొంపికుంటలోని పద్మశాలి భవనంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రామ్మూర్తి పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఇటీవల నూతనంగా ఎన్నికైన మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, రామగుండం కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానం డైరెక్టర్ కుందారపు శంకర్ లను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులకు పైగా సాధించి ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంట, నాగారం, గొల్లపల్లి, సిద్ధిపల్లి, జూలపల్లి, కల్వచర్ల, నాగెపల్లి గ్రామాలకు చెందిన పద్నాలుగు మంది పద్మశాలి విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిపి శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. అదేవిధంగా వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన పద్మశాలి కుల బంధువులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. చేనేత వృత్తిని కాపాడుకోవడంతో పాటు విద్యలో పిల్లలు



ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. గత ఏడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తున్న కుందారపు బాపు సేవలను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, సాయిరి మహేందర్, డివిజన్ ఉపాధ్యక్షులు భీముని వెంకటస్వామి, మాజీ జడ్పీటీసీ ఎల్లె రామ్మూర్తి, రామగిరి కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సదానందం, సీనియర్ జర్నలిస్ట్ మాటేటి కుమార్, జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు కూచన మల్లయ్య మహర్షి ఓదెల పద్మశాలి మండల అధ్యక్షులు పర్శ రమేష్, సిద్ది పల్లె సర్పంచ్ శ్రీమతి బంగారు కళ్యాణి మహేష్, చిన్న ఓదాల సర్పంచ్ నాగుల రాజయ్య, మాజీ కౌన్సిలర్ ములుకుంట్ల కృష్ణస్వామి, మాజీ సర్పంచులు రామ్ రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ గుండేటి శ్రీమూర్తి, వార్డు సభ్యులు కొండి అనిల్, కనుకుంట్ల రాజేందర్, మానాల ప్రభాకర్, వేముల వెంకటేశం, మెరుగు శ్రీనివాస్, తదితర నాయకులు, పెద్దఎత్తున కుల బంధువులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో

# మెరిసిన నిజామాబాద్ క్రీడాకారులు

### క్రీడాకారులను అభినందించిన పోలీసు కమిషనర్




నిజామాబాద్ అర్బన్ ఆగష్టు 8 జనంసాక్షి : థాయిలాండ్‌లో జరిగిన 9వ హీరోస్ అంతర్జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో నిజామాబాద్ క్రీడాకారులు మెరిశారు. నిజామాబాద్, తెలంగాణ, భారతదేశానికి అపారమైన గౌరవాన్ని తీసుకువస్తూ బోధన్ రోడ్, ఎన్ఆర్ఐ కాలనీ లో ఉన్న తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా (టీఎంఏఏఐ) విద్యార్థులు థాయిలాండ్‌లోని పట్టాయాలో ఉన్న ఈస్టర్న్ నేషనల్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక 9వ హీరోస్ అంతర్జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈ అంతర్జాతీయ చాంపియన్‌షిప్ లో 33 దేశాల నుండి 4403 కంటే ఎక్కువ మంది క్రీడాకారులు పాల్గొనడంతో ఇది అత్యంత పోటీతో కూడిన ప్రపంచ తైక్వాండో ఈవెంట్లలో ఒకటిగా నిలిచింది. భారతదేశాన్ని ప్రతినిధ్యం వహిస్తూ టీఎంఏఏఐకి చెందిన ముగ్గురు ప్రతిభావంతులైన విద్యార్థులు మొత్తం 4 పతకాలు సాధించి విశేష విజయాన్ని నమోదు చేశారు: షేఖ్ మైతాబ్ అహ్మద్ (-81 కిలోలు) రెండు విభాగాల్లో పోటీ చేసి 1 బంగారు పతకం, 1కాంస్య పతకం గెలుచుకుని తన ప్రతిభను చాటాడు. షేక్ తల్హా (-41 కిలోలు) శక్తివంతమైన ప్రదర్శనతో ఒక వెండి పతకం సాధించాడు ఇల్హాన్ అబ్దుల్లా ఫారూకీ (-31 కిలోలు) అద్భుతమైన సంకల్పం, పోరాటస్ఫూర్తితో ఒక కాంస్య పతకం సాధించాడు. ఈ విశేష విజయాలు టీఎంఏఏఐ లో డా. అబ్దుల్లా ఫారూకీ, అంతర్జాతీయ కోచ్, రిఫరీ, భారత గౌరవ రత్న సమ్మాన్ అవార్డు గ్రహీత మార్గదర్శకత్వంలో అందుతున్న క్రమశిక్షణ, అంకితభావం, ఉన్నత స్థాయి శిక్షణను ప్రతిబింబిస్తున్నాయి. ఆయన ఈ యువ ఛాంపియన్లను తీర్చిదిద్దడంలో, నిజామాబాద్‌ను అంతర్జాతీయ వేదికపై నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారు. నిజామాబాద్‌కు తిరిగి వచ్చిన తర్వాత క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సాదరంగా స్వాగతించి సన్మానించారు. ఆయన పతక విజేతలకు సర్టిఫికెట్లు అందజేసి వారి విజయాలను ప్రశంసించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని, ఆరోగ్యకరమైన విజయవంతమైన జీవితానికి శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని తెలిపారు. క్రీడలు ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, బలమైన భవిష్యత్తును నిర్మించడంలో కీలకమని నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ పేర్కొన్నారు. ముఖ్యంగా తైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థులు ముందుకు వచ్చి చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మాజీ ఉప మేయర్ మిర్ మజాజ్ అలీ సాహబ్ కూడా తమ నివాసం లో తైక్వాండో విద్యార్థులందరినీ సన్మానించి పతక విజేతలను అభినందించారు. నిజామాబాద్‌కు చెందిన ఈ క్రీడాకారులు భవిష్యత్తులో ఇన్షా అల్లాహ్ ఆసియా ఒలింపిక్ పతకాలను సాధించి దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ యువ క్రీడాకారుల విజయాలు వారి తల్లిదండ్రులు, తైక్వాం డో సమాజం, మొత్తం నిజామాబాద్ జిల్లాకు అపారమైన ఆనందం, గర్వాన్ని కలిగించాయి. ఈ విజయం కష్టపడి పని చేయడం, అంకితభావం, పెరుగుతున్న క్రీడా సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ఈ విజయం నిజామాబాద్ , తెలంగాణకు గౌరవాన్ని మాత్రమే కాకుండా ప్రపంచ తైక్వాండో వేదికపై భారతదేశ ప్రతిష్ఠను మరింత బలపరుస్తుందన్నారు.



## జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో సదాశివనగర్ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**సదాశివనగర్, ఆగస్టు8 (జనంసాక్షి):**
కామారెడ్డి జిల్లా యోగా భవన్‌లో ఇండియన్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో సదాశివనగర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. అండర్-14 బాలుర విభాగంలో ఆర్టిస్టిక్ పెయిర్ విభాగంలో మనోహర్, సాత్విక్ ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. రిథమిక్ పెయిర్ విభాగంలో శశాంక్, శ్రీవాత్సవ్ ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ అందుకున్నారు. ఇదే విభాగంలో భగవంత్ రెడ్డి, శ్రీమాన్ చారి తృతీయ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించారు.
అండర్-14 బాలుర ట్రెడిషనల్ ఈవెంట్‌లో సాత్విక్ ప్రతిభ కనబరిచాడు. బాలికల విభాగంలో రిథమిక్ పెయిర్‌లో మనుశ్రీ, వర్షిణి నాలుగో స్థానంలో నిలిచారు. విద్యార్థుల విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. యోగాసన పోటీల్లో విద్యార్థులు పతకాలు సాధించడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.

## మృతి చెందిన కిరణ్ కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందచేత

### -ఆపదలో అండగా నిలిచిన ఉపాధ్యాయులు



**రామగిరి, ఆగస్టు 08 ( జనంసాక్షి):**
కల్వచర్ల ఆపదలో ఉన్న విద్యార్థిని కుటుంబానికి అండగా నిలిచి కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మానవత్వాన్ని చాటుకున్నారు. కల్వచర్లకు చెందిన మైలగని కిరణ్ ఆకస్మికంగా మృతి చెందడంతో, ఆయన కుమార్తె శాన్విక కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎంపీపీఎస్, జెడ్పీబీఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు ముందుకొచ్చారు. శాన్విక ప్రస్తుతం కల్వచర్ల ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తోంది. ఆమె కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రెండు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు సమష్టిగా రూ.15,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్యార్థుల చదువుతో పాటు వారి కుటుంబాల సంక్షేమం పట్ల కూడా తాము బాధ్యతగా ఉంటామని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కష్టకాలంలో విద్యార్థిని కుటుంబానికి చేయూతనందించిన ఉపాధ్యాయుల సేవాభావాన్ని పలువురు అభినందించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు ఉన్న ఆత్మీయతకు ఈ సహాయం నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, దేవేందర్, వేణుగోపాల్, రవి, కిష్టయ్య, పద్మావతి, సాధన, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా బిగుల్ల విజయ్

**ఇల్లంతకుంట జూలై 08(జనంసాక్షి )**
కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా కందికట్కూర్ గ్రామానికి చెందిన బిగుల్ల విజయ్ నియమితులయ్యారు. పార్టీ నాయకత్వం ఆయనను మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా విజయ్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.బిగుల్ల విజయ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఎస్సీ వర్గాల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు.
ఎస్సీ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హక్కులు అందేలా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ప్రజా సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని విజయ్ పేర్కొన్నారు.



## శ్రీ బాలాంజనేయ స్వామిని దర్శించుకున్న గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

### ఆలయానికి మౌలిక వసతులతో పాటు విద్యుత్ సదుపాయంకు కృషి చేస్తానని హామీ

**భిక్కనూరు ఆగస్టు 08 (జనం సాక్షి):**
భిక్కనూరు మండల కేంద్రంలో గల శ్రీబాలాంజనేయ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర పిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శనివారం సందర్శించి స్వామి వారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు, అనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు కావలసిన మౌలిక సౌకర్యాలతో పాటు ఆలయానికి అవసరమైన విద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు, ఈ సందర్భంగా ఆయనకు ఆలయానికి వచ్చే భక్తులు, గ్రామస్తులు, ఆలయ నిర్వహకులు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కాంపెల్లి శ్రీనివాస్ నియామకం



**ముస్తాబాద్ ఆగస్టు 8( జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం చికోడ్ గ్రామానికి చెందిన కాంపెల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా నియామకం అయినట్లు తెలిపారు శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాకు సహాయ సహకారాలు అందించిన కేకే మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## జూలపల్లిలో దోమల నివారణకు ఫాగింగ్

**కమాన్ పూర్ ఆగస్టు 08, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో దోమల నివారణకు దోమల మందు ఫాగింగ్ చేయించారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, వార్డు సభ్యులు బొల్లంపల్లి సంతోష్ కుమార్, ఇరుగురాల రాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

**ఆర్మూర్, ఆగస్టు 8(జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకయైన బోనాల వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, పోతరాజు,అమ్మవారి వేషధారణ,తెలంగాణ జానపద వేషధారణలతో ఆకట్టుకున్నారు.చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని అలరించాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మధులత మాట్లాడుతూ.. బోనాలు తెలంగాణ ప్రజల భక్తి, సంస్కృతి, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తమ సంస్కృతి,సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడం విద్యాసంస్థల బాధ్యత అని పేర్కొన్నారు.తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లకు దరఖాస్తుల ఆహ్వానం

### అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత?గీత కార్మికులు గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలి



**సిరికొండ ఆగస్టు 08 (జనం సాక్షి ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సిరికొండ ఎంపీడీవో హైమద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వారు అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించి నేరుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.అర్హతలు: వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు వరకు వివాహం కాని మహిళలు, 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులు, 50 ఏళ్లు పైబడిన చేనేత, గీత కార్మికులు కొత్త పెన్షన్లకు అర్హులుగా పేర్కొన్నారు.సమర్పించాల్సిన ధ్రువపత్రాలు: వితంతువులు భర్త మరణ ధ్రువపత్రం లేదా భర్త నుంచి విడిగా ఉంటున్నట్లు స్థానిక తహసిల్దార్ ఇచ్చిన నివేదికను సమర్పించాలి. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, చేనేత?గీత కార్మికులు సంబంధిత సొసైటీ సభ్యత్వం, గుర్తింపు ధ్రువపత్రాలను అందజేయాల్సి ఉంటుంది.అర్హులైన వారు అవసరమైన అన్ని ధ్రువపత్రాలతో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో హైమద్ కోరారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు

**ముస్తాబాద్ ఆగస్టు 8 (జనం సాక్షి)**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వల్ల ముస్తాబాద్ పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు .ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పడి 8 సంవత్సరాలు కావస్తున్న ఏం అభివృద్ధి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు మూడు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు కూడా ముస్తాబాద్ మండలంలో బీటీ రోడ్డు కూడా మంజూరు చేయలే. బిఆర్ఎస్ ప్రభుత్వం కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు 20022, సంవత్సరంలో 14 కోట్లు మంజూరు కావడం జరిగింది దుబ్బాక నుండి ముస్తాబాద్ సిరిసిల్ల వరకు బీటీ రోడ్డు అయేది. కానీ దాన్ని కొంతమంది అడ్డు కలిగి వేరే దిక్కు మళ్ళించడం జరిగింది. ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ పాలకులు ముస్తాబాద్ పట్టణంలో దుబ్బాక రోడ్డు చాలా అధ్వానంగా ఉంది ఎటు సైడు అటు సైడు ఇండ్ల వాళ్లకు ఇబ్బందికరంగా ఉంది రాకపోకల కూడా టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనాదారులు చాలా అవస్థల పాలవుతూ వెహికల్ నడుపుతున్నారు వెంటనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే బీటీ రోడ్డు మంజూరు చేయాలి పనులు ఏర్పాటు చేయాలి లేకపోతే దీనిపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రాజు, చుంచు మల్లన్న, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లూరి నాగరాజు, నల్ల సంతోష్, బట్టు పరశు రాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే పెద్దలకు జైలు శిక్ష ఎస్సై జ్యోతి ఏ



**ముస్తాబాద్ ఆగస్టు 8 (జనం సాక్షి)**
మైనర్లకు వాహనాలు ఇస్తే పెద్దలపైన కేసులు పెట్టి జైలు పంపించడం జరుగుతుంది. కఠిన చర్యలు తీసుకోబడును ముస్తాబాద్ మండలం లోని రామలక్ష్మణ పల్లె శివారులో మైనర్ బాలుడికి కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్సై జ్యోతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని లేనిచో చర్యలు తప్పవని అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు జరగకుండా సహకరించాలని అన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా యోగా పోటీల్లో సురుకుట్ల చరిత్ ప్రతిభ



**మెట్‌పల్లి, ఆగస్టు 8 (జనం సాక్షి )**
మెట్‌పల్లి పట్టణంలోని వివేకానంద యోగ కేంద్రం కు చెందిన యోగ విద్యార్థి సురుకుట్ల చరిత్ యోగా పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఎజూఓ యోగాచార్య శ్రీ చిట్యాల బాలయ్య ఆశీస్సులతో యోగ మాస్టర్ డా.చిట్యాల శ్రావణ్ కుమార్ ఆర్య వద్ద శిక్షణ పొందుతున్న సురుకుట్ల చరిత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి యోగా పోటీల్లో రెండు విభాగాల్లో పాల్గొని సత్తా చాటాడు. పోటీల్లో ఆర్టిస్టిక్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించడంతో పాటు, ట్రెడిషనల్ విభాగంలో నాలుగో స్థానం కైవసం చేసుకోవడం ఈ ప్రతిభతో రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక కావడం విశేషం.చిన్న వయసులోనే క్రమశిక్షణ, ఏకాగ్రత, నిరంతర సాధనతో యోగాలో ప్రతిభ కనబరుస్తున్న చరిత్‌ను యోగాచార్యులు, శిక్షకులు, కుటుంబ సభ్యులు, మెట్‌పల్లి పట్టణ ప్రజలు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.మెట్‌పల్లి యోగ విద్యకు గర్వకారణంగా నిలుస్తున్న సురుకుట్ల చరిత్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## మోడల్ స్కూల్‌లో ఘనంగా “మా బడి బోనాలు”

### -తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన



శంకరపట్నం, ఆగస్టు 8 జనంసాక్షి
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలుపాలని ఉద్దేశంతో శంకరపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో శనివారం “మా బడి బోనాలు” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల పండుగను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కె. ప్రభాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తెలంగాణ సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ముఖ్యంగా పోతురాజు వేషధారణలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పోతురాజుల నృత్యాల నడుమ విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను ఎత్తుకొని రావడంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో నెలకొన్న పండుగ వాతావరణం అందరినీ ఆకట్టుకుంది. విద్యతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు చేరువ చేసే ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## శ్మశాన వాటికకు విద్యుత్ సౌకర్యం

బోధన్, ఆగస్టు 8 ( జనంసాక్షి ) :



సాలూర మండలం జాడి జమాల్‌పూర్ గ్రామంలోని శ్మశానవాటికకు విద్యుత్ సౌకర్యంను శనివారం విద్యుత్ అధికారులు కల్పించారు. జాడి జమాల్‌పూర్ గ్రామపంచాయతీ శ్మశానవాటికకు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు మరియు విద్యుత్ లైన్ పనులు పూర్తయ్యాయి. దీంతో శ్మశానవాటికకు విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. వినాయక నిమజ్జనం బతుకమ్మ కుంటలో కూడ పోల్ వేయించడం జరిగింది,ఈ సదుపాయం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప్ప సర్పంచ్ యాపరు శ్రావణ్, విద్యుత్ సిబ్బంది లైన్మన్ లక్ష్మణ్, జెఎల్ఎం ముజీబ్, గ్రామ పెద్దలు గురు బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు షాపులే సక్రమం..

○ అనుమతులు ఇప్పిస్తానన్న ఎమ్మెల్యే ఎక్కడ..?

○ అసలు అనుమతులే లేవంటూ నోటీసులు పంపించిన సింగరేణి..

గోదావరిఖని, జనంసాక్షి :



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎల్బీనగర్ ప్రాంతంలో నిర్మాణం జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటూ నిన్న మున్సిపల్ యంత్రాంగం వచ్చి నిర్మాణాలను ధ్వంసం చేసి ఇక్కడ 6 షాపులు సక్రమమని మిగతా పిల్లర్లను తొలగించడం జరిగింది. అనుమతులున్న ఆర్ షాపులకు ఎమ్మెల్యే దగ్గరుండి అనుమతులు ఇప్పిస్తాడు అని చెప్పి చెప్పడం జరిగింది కానీ వారు చెప్పి కొన్ని గంటలు గడవక ముందే ఎల్బీనగర్ లో జరుగుతున్న కాంప్లెక్స్ నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేవంటూ సింగరేణి అధికారులు పిల్లర్లకు నోటీసులు అంటించి వెళ్లడం జరిగింది. మీరు కట్టుకోండి నేనున్నానంటూ నమ్మబలికిన ఎమ్మెల్యే ఎక్కడ అని ప్రశ్నించిన సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేనున్నా కట్టుకొమ్మని ఓవైపు స్నేహ హస్తమిస్తూనే మరోవైపు కట్టుకున్న కాంప్లెక్స్ లను నిర్దాక్షణ్యంగా కూల్చివేయడం సరైన పద్ధతి కాదని సూర్య దుయ్యబట్టారు ఈరోజు ఎల్బీనగర్ కాంప్లెక్స్ లో లబ్ధిదారులకు మించి అక్రమార్కులు నిర్మాణం చేసుకోవడం వల్లనే ఈ నిర్మాణాలను కూల్చివేయడం జరిగిందని ఒకవేళ నిజంగానే ఇక్కడ లబ్ధిదారులు ఉంటే వాళ్ల యొక్క పేర్లను బహిరంగపరచాలని లేకపోతే వీళ్ళ చెప్పులు మెడకు వేసుకుంటావు అని ఒక దళిత కార్పొరేటర్ ఐన నన్ను ఇక్కడ ప్రశ్నించడం జరిగింది మరి ఇప్పుడు అసలు కాంప్లెక్స్ కి అనుమతులే లేవంటూ సింగరేణి అధికారులు నోటీసులు అంటించి పోయారు . మరిప్పుడు చెప్పులు ఎమ్మెల్యే మెడకి వేసుదా లేక ఆయన చెంచాల మెడికేసుదా మరి ఆయనే చెప్పాలని చెప్పి సూర్య డిమాండ్ చేశారు. మొదటి నుండి చెప్పినట్టుగానే 41వ డివిజన్ కు సంబంధించిన బాధితులకు ఏ ఒక్కరికి దుకాణం కేటాయించకున్న వాళ్లని ఇబ్బందుల గురిచేసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు టెంట్ ఏసుకొని కూర్చుంటానని చెప్పి సూర్య హెచ్చరించారు.

## సామాజిక సేవలకు గుర్తింపుగా శ్రీధర్ రెడ్డికి గౌరవ డాక్టరేట్

సిరిసిల్ల టౌన్ ఆగస్టు 8 (జనం సాక్షి)



సామాజిక సేవారంగంలో విశిష్ట సేవలు, వృత్తిపరమైన ప్రతిభ, సమాజా నికి చేసిన సేవలను గుర్తిస్తూ "యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్‌షిప్ అండ్ ఎక్సలెన్స్ సంస్థ" ఎద్మల శ్రీధర్ రెడ్డికి "డాక్టర్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్" గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయాలని నిర్ణయించింది.యూనివర్సిటీ సెలెక్షన్ కౌన్సిల్ ఆమోదంతో, డా. శ్రీకాంత్ తొడేటి, జాయింట్ డైరెక్టర్ యూ.ఏ.యు వారి నామినేషన్ మేరకు ఈ గౌరవాన్ని ప్రకటించారు. శ్రీధర్ రెడ్డి సేవలకు, అంకితభావానికి గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్‌ను అందిస్తున్నట్లు యూని వర్సిటీ పేర్కొంది. ఆగస్టు 29న శనివారం పుదుచ్చేరిలో నిర్వహించనున్న యూనివర్సిటీ కాన్వొకేషన్ కార్యక్రమంలో ఈ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నట్లు ప్రకటనలో వెల్లడించింది.



## ఈనెల 16వ తేదీన హిందూ శక్తి సమ్మేళనం

బోధన్, ఆగస్టు 8 ( జనంసాక్షి ) :

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా బోధన్ నగరంలో ఈనెల 16వ తేదీన ఉదయం 10 గంటలకు మహాలక్ష్మి మందిరంలో హిందూ యువశక్తి సమ్మేళనంను నిర్వహించనున్నట్లు సమితి సభ్యులు తెలిపారు. ఈ మేరకు శనివారం బోధన్ నగర ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వివిధ క్షేత్ర కార్యకర్తల సమక్షంలో సమ్మేళనానికి సంబంధించిన ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. నగరంలోని హిందూ యువకులు, పెద్దలు సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలిరావాలని బోధన్ నగర హిందూ యువశక్తి సమ్మేళనం సమితి సభ్యులు కోరారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించిన బోనాల సంబరాలు



8వ కాలనీ (జనంసాక్షి)అగస్ట్ 8:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బోనాల సంబరాలు అంబరాన్నంటాయి. ఈ మేరకు శనివారం ఓ ప్రైవేట్ పాఠశాలలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారు, పోతురాజు వేషధారణలో పాల్గొని తమ అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. శివశక్తులుగా ప్రియాంక బోనాల ఆటతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, ఎనిమిదో కాలనీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గసికంటి రవీందర్, మండల జనరల్ సెక్రటరీ కుమారస్వామి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## బొచ్చు శంకర్‌కు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు

8వ కాలనీ (జనంసాక్షి)ఆగస్టు 8: ఆర్జీ–3 సెక్యూరిటీ విభాగంలో పనిచేసిన బొచ్చు శంకర్‌కు ఇటీవల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు లభించిన సందర్భంగా తోటి సెక్యూరిటీ సిబ్బంది ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం పోతన కాలనీలోని ఆయన నివాసంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, శంకర్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా సెక్యూరిటీ సిబ్బంది మాట్లాడుతూ, బొచ్చు శంకర్‌కు జాతీయ స్థాయి అవార్డు లభించడం అభినందనీయమని, ఆయన సేవలకు గుర్తింపు లభించడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో గోపతి రమేష్, కారపాకల సుధాకర్, పులిపాక రాజన్న, మోరే సారయ్య, చిలుకల రవి, తాటికొండ శ్రీనివాస్, పదాల బుచ్చన్న , మహమ్మద్ మసూద్ అలీ, కొండపలకల సంపత్, ఇంద్ల శ్రీధర్, చెల్లా మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని బొచ్చు శంకర్‌కు అభినందనలు తెలిపారు.



## భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ పత్రికా సమావేశం

భీంగల్ టౌన్, ఆగష్టు 8(జనం సాక్షి)



భీంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్,పట్టణ అధ్యక్షుడు పర్స అనంతరావు(కౌన్సిలర్) ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పెన్షన్ అర్హత,దరఖాస్తు విధానాన్ని ప్రజలకు వివరించడానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాలకు కొత్తగా పెన్షన్లు అందించేందుకు నూతన పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చిందని, వితంతువులు, వికలాంగులు, నేత కార్మికులు, ఒంటరి మహిళలు, దయాలసిస్ రోగులు, గీత కార్మికులు, ఫైలేరియా బాధితులు,అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, తమ దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో, సంబంధిత గ్రామపంచాయతీలో, మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మీడియా ముఖంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అరిగేల జనార్దన్, సేపూరు చరణ్ గౌడ్, భోజ గౌడ్, వాక మహేష్, మంద గోవర్ధన్, మున్సిపల్ కౌన్సిలర్లు సందీప్, సతీష్, అంజుమ్, ద్రైది సురేష్, బొర్రన్న, పల్లె శేఖర్, రాజేశ్వర్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలిన మహిళకు ఆర్థిక సహాయం అందించిన మేముసైతం

బోధన్, ఆగస్టు 8 ( జనంసాక్షి ) :



నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన, కాలిన గాయాల కారణంగా చికిత్స పొందుతున్న మహిళ వైద్య ఖర్చుల నిమిత్తం మేముసైతం సంస్థ అధ్యక్షులు డా. నవీన్ కుమార్ గైని ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయంను అందించారు. సమాజంలోని అవసరంలో ఉన్న మరియు కష్టాల్లో ఉన్న పౌరులకు అండగా నిలవడం సంస్థ యొక్క నిరంతర ప్రయత్నమని ఆయన తెలిపారు. అదే సమయంలో సంబంధిత మహిళ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## భిక్కనూరు సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

### విద్యార్థులు పోతరాజుల విన్యాసాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు

భిక్కనూరు ఆగస్టు 08 (జనం సాక్షి):

భిక్కనూరు మండల కేంద్రంలో గల ప్రైవేట్ విద్యా సంస్థ సిద్ధార్థ విద్యాలయంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచే ఆషాఢ మాసం బోనాల పండుగలు ఘనంగా నిర్వహించారు,ఈసందర్భంగా విద్యార్థులు విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకుని పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణంతో కళకళలాడగా, విద్యార్థులు పోతరాజుల విన్యాసాలతో గ్రామ దేవతలకు అలంకరించిన బోనాలు డప్పు చప్పుళ్ళతో గ్రామంలోని పురవీధుల గుండా డీజే సౌండ్ సిస్టంతో అమ్మవారు పాటలతో ప్రత్యేక అలంకరణతో విద్యార్థులు అలంకరించిన విన్యాసాలతో గ్రామంలోని మల్లన్న దేవాలయానికి,మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించారు,ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు, ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్, ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యాయులు ముదాంబాబు,కల్పన, శైలజ,స్వర్ణలత,నవిత, దివ్య, శ్రీవాణి, భవాని పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## మోకాలి చికిత్సకు రూ.75 వేల ఎల్ఓసీ మంజూరు



ముత్తారం, ఆగస్టు 08 (జనంసాక్షి): ముత్తారం మండల కేంద్రానికి చెందిన గుర్రం వరలక్ష్మి మోకాలి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.75 వేల విలువైన ఎల్ఓసీ (లూఅ) మంజూరైంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో ఈ ఆర్థిక సహాయం మంజూరైంది.గుర్రం వరలక్ష్మి మోకాలి సమస్యతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.వైద్య చికిత్సకు అయ్యే ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి శ్రీధర్‌బాబును ఆమె కుటుంబ సభ్యులు కోరారు.దీనిపై మంత్రి వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.75 వేల ఎల్ఓసీ మంజూరు చేయించారు.మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన ఆస్పత్రి సహాయకులు గుర్రం వరలక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## శతచండీ యాగంతో ఇందూరు పావనం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 జనంసాక్షి : ఇందూరు: శత చండీయాగంతో ఇందూరు పావనమైందని, లోక కళ్యాణార్థం యాగం చేయడం అద్భుతమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన శత చండీయాగం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ యాగంతో ఎల్ నినో పరిస్థితులను అధిగమించి మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజుల యాగం ఫలితం మొదటి రోజే చూశామని సమృద్ధిగా వర్షం కురిసిందని గుర్తు చేశారు. రైతు బాగుంటే అందరూ బాగుంటారని, దేశం బాగుంటుందన్నారు. హిందూ ధర్మంలో మాత్రమే "సర్వే జన సుఖినో భవంతు" అని అంటారని, అందరికోసం వేడుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యాగం నిర్వహణకు కృషి చేసిన అన్ని సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో ఫ్యాన్సీ డ్రెస్, మెహందీ పోటీలు

కొప్పదండి, ఆగస్టు 8 (జనం సాక్షి): మండలంలోని భూపాలపట్నం లో సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీ , మెహందీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని తమ ప్రతిభను, సృజనాత్మకతను ప్రదర్శించారు.ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో విద్యార్థులు వివిధ పాత్రలు, సంప్రదాయ వేషధారణలు ప్రత్యేక సందేశాలను ప్రతిబింబించే దుస్తులతో అలరించారు. మెహందీ పోటీలో విద్యార్థులు అందమైన డిజైన్లను రూపొందిస్తూ తమ కళాత్మక నైపుణ్యాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో మెహందీకి ఉన్న ప్రత్యేకత, మన భారతీయ సంప్రదాయాల్లో దాని ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సంప్రదాయాల పట్ల అవగాహనను పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పర్సనల్ మేనేజర్ తిరుపతికి సన్మానం..

గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం డివిజన్ వన్ ఏరియాకు బదిలీపై వచ్చిన రెడ్డి మల్ల తిరుపతి పర్సనల్ మేనేజర్ ని శనివారం మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు మాలం మధు, కార్పొరేషన్ అధ్యక్షుడు సోగాల వెంకటి, ప్రధాన కార్యదర్శి మర్రి ఐలయ్య, అధికార ప్రతినిధి ఆడమంద శ్రీహరి, సమన్వయకర్త నంది నరేష్, టీం పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అందుగుల రాజేశం, సంఘం అడ్వైజర్స్ పిట్టల వెంకటి, నంది నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ స్ అందుగుల లింగయ్య, నూకల మొండి, టీం సభ్యులు బాధ అంజయ్య, కాసర్ల వెంకటస్వామి, బొమ్మక జగదీష్ , తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడా స్ఫూర్తికి కరీంనగర్ వేదిక

## రేపే 18వ ఈశా గ్రామోత్సవం తెలంగాణ డివిజన్ స్థాయి ఫైనల్స్

కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 08 ( జనం సాక్షి) గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించేందుకు ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 18వ 'ఈశా గ్రామోత్సవం' తెలంగాణ డివిజన్ స్థాయి క్రీడా పోటీలు తుది దశకు చేరుకున్నాయి. తెలంగాణలోని ఎనిమిది జిల్లాల నుంచి విజేతలు, రన్నరప్‌లుగా నిలిచిన అత్యుత్తమ జట్లు ఫైనల్స్‌లో తలపడనున్నాయి.

ఆగస్టు 9న కరీంనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో డివిజన్ స్థాయి ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, ప్రతిభావంతులకు మెరుగైన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆగస్టు 9న సాయంత్రం 4.30 గంటల నుంచి ఫైనల్ మ్యాచ్‌లతో పాటు గ్రాండ్ ముగింపు వేడుకలు నిర్వహించనున్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేయడంతో పాటు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. క్రీడలు, సంస్కృతిని మేళవిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

'ఒక బంతి ప్రపంచాన్ని మార్చగలదు' అనే సందేశంతో దేశంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈశా గ్రామోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.



## ఘనంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ జన్మదిన వేడుకలు

### నిజాంసాగర్‌లో మాజీ జడ్పీటీసీ జయ ప్రదీప్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు

నిజాంసాగర్( జనం సాక్షి 8) (జనంసాక్షి): జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ జన్మదిన వేడుకలను నిజాంసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జుక్కల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ జయ ప్రదీప్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రపు వెంకటేశం, డాక్టర్ నారాయణ, గౌస్ పటేల్, రామకృష్ణ, అజ్జం దుర్గయ్య, మోయిన్, రాములు, శేఖర్, బాబు, వినోద్, సాయిలు, కిష్టయ్య, మల్లయ్య, ప్రవీణ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జంగంపల్లి గురుకుల విద్యార్థి జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన రమావత్ వెన్నెల



భిక్కనూరు ఆగస్టు 08 (జనం సాక్షి): భిక్కనూరు మండలం జంగంపల్లిలోని మహాత్మాజ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థిని రమావత్ వెన్నెల జేఈఈ మెయిన్స్ లో అర్హత సాధించి, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నాగాలాండ్ లో సీటు సాధించి,ఈఘన విజయం ఆమె కష్టపడి చదవడం పట్టుదల నిరంతర శ్రమకు నిదర్శనంగా నిలిచింది,విద్యార్థిని విజయానికి పాఠశాల,కళాశాల అధ్యాపకుల నిరంతర కృషి మార్గదర్శకత్వం ప్రోత్సాహం,తల్లిదండ్రుల సహకారం ఎంతగానో దోహద పడినట్లు తెలిపారు, గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అయినా ఎన్.ఐ.టీ.లో సీటు సంపాదించడం పట్ల పాఠశాల సిబ్బంది తోటి విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాల సాధించాలని ఆకాంక్షిస్తూ రామావత్ వెన్నెలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# జమ్మికుంట పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

### ప్రజలు సర్వేకు సహకరించాలి - ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్

జమ్మికుంట,ఆగస్టు 08 (జనం సాక్షి): జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పి ఎల్ ఎస్ ఎఫ్?2026)లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జమ్మికుంట పట్టణంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామిని, మేనేజర్ జి. రాజిరెడ్డిని,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధ గోని రామకృష్ణ గౌడ్ లను వారి వారి కార్యాలయాల్లో కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సర్వే లక్ష్యాలు, పాము ఖ్యతను వివరించామన్నారు. దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయమైన గణాంకాలను రూపొందించే దుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సర్వేలో మొదటి దశలో కుటుంబాల సాధారణ వివరాలను నమోదు చేసిన అనంతరం, ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెలా ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల విద్యార్హతలు, విద్యాభ్యాసం, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలి పనులు, పని చేసిన గంటలు, వేతన వివరాలు, మహిళల ఆదాయ వనరులు తదితర వివరాలను నమోదు చేస్తామని పేర్కొన్నారు. అలాగే జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబెర్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్ మరియు ప్లాట్‌ఫారమ్ కార్మికుల వివరాలను కూడా సేకరిస్తామని తెలిపారు.ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుం దని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని ఆయన తెలిపారు. ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతం కావడానికి సహకరించాలని గుర్రం శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు గౌడ్, బిల్ కలెక్టర్ గుంటి సాయికృష్ణ, మెప్మా సెక్షన్ సిబ్బంది బండి రజిత, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## సీపీఎస్ రద్దు కోసం ఛలో హైదరాబాద్

### ఆగస్టు 23న భారీగా తరలిరావాలి



**ముత్తారం ఆగస్టు 08(జనంసాక్షి)** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి,పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 23న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యాజూాజుఖ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జినుకల వెంకటేష్ పిలుపునిచ్చారు.జెడ్పీహెచ్ఎస్ ఖమ్మంపల్లి పాఠశాల ఆవరణలో ఛలో హైదరాబాద్ పోస్టర్‌ను యాజూాజుఖ రాష్ట్ర నాయకులు జినుకల వెంకటేష్,కుల్ల రాజేందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు,ఓపీఎస్ పునరుద్ధరణ కోసం ఉద్యోగులు, ఉపా ధ్యాయులు ఐక్యంగా ఉద్యమి ంచాలని కోరారు.ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దూస మల్లయ్య, సునీల్ ,ప్రవీణ్ ,సరోత్తంరెడ్డి, పద్మ, ఫిలిప్ ప్రసాద్,నరేష్ తదితర ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.

## భర్త పై మొదటి భార్య,కుటుంబ సభ్యులు కత్తితో దాడి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 (జనంసాక్షి)** ఉదయం పూట ఇంట్లోకి చొరబడి కత్తులతో దాడి చేసిన ఘటన శనివారం వేములవాడలో చోటు చేసుకుంది.వేములవాడలోని న్యూ అర్బన్ కాలనీలో వావిలాల శంకర్ పై తన మొదటి భార్య,ఆమె సోదరులు కలిసి కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో శంకర్ స్వల్ప గాయలతో తప్పించుకోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారూ. ఘటన స్థలానికి పోలీస్ చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా గాయపడ్డ శంకర్ ఆసుపత్రిలో మాట్లాడుతూ తన మొదటి భార్యతో తనకు ప్రాణ హాని ఉందని అందుకే తనకు విడాకులు ఇచ్చి మరో పెళ్లి చేసుకున్నన్నారు.మొదటి భార్య తన తల్లికి మందు పెట్టి చంపిందని, తన బిడ్డ కూడ అల్లుడికి మందు పెట్టి చంపిందన్నారు. ఈ క్రమంలో తన మొదటి భార్యకు విడాకులు యిచ్చి తను రెండో పెళ్లి చేసుకున్నని, కుల పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం తన మొదటి భార్యకు ఇల్లు కట్టించి ఇచ్చానన్నారు. ఆమెకు నేను ఉంటున్న ఇల్లు కూడ కావాలని ఇబ్బంది చేస్తుందని నేను దానికి నిరాకరించడంతో నాపై ఇలా దాడికి పాల్పడ్డారని శంకర్ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# 5 సంవత్సరాలు గడుస్తున్న అప్డేట్ కానీ గ్రామపంచాయతీలు ఎన్నో

- మీసేవ కు దరఖాస్తు చేసుకున్న పాత గ్రామపంచాయతీ పేరే
- కొత్త గ్రామపంచాయతీ పేరు కుల ఆదాయ పత్రాలలో రాని వైనం




**గాంధారి ఆగస్ట్8(జనంసాక్షి)**నూతన గ్రామ పంచాయతీలు ఏర్పడి దాదాపు ఐదు సంవత్సరాలు గడిచిన ఇప్పటికి మీ సేవలో 33 గ్రామ పంచాయతీ ల నే రెవెన్యూపరంగా చూపిస్తుంది రికార్డు పరంగా పేరుకేమో 45 గ్రామ పంచాయతీలు అని రికార్డులకే పరిమితమయ్యాయి కానీ మీ సేవ కేంద్రంలో మాత్రం కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు వస్తే నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలు మాత్రం అందులో కనిపి ంచడం లేదు దీంతో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది .అప్డేట్ కానీ గ్రామ పంచాయతీలు ఎన్నో రికార్డ్ ప్రకారం గాంధారి మండల కేంద్రంలో మొత్తంగా 45 గ్రామపంచాయతీలు కలవు. అయితే రెవెన్యూ రికార్డు పరంగా మీ సేవలో 33 గ్రామపం చాయతీలను చూపు తుంది. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలో ఇంకా అప్డేట్ కాకపోవడంతో ఆ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు పాత గ్రామపంచాయతీ పేరు ఏదైతే ఉందో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచా యతీలో కూడా పాత గ్రామ పంచాయతీ పేరు రావడంతో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచా యతీలో నివసిస్తున్న ప్రజలకు ఇబ్బ ందులు తప్పడం లేదు.తహసిల్దార్ కు వివరణ కోరగ అతిపెద్ద గ్రామ పంచాయతీ మం డలమైన గాంధారి 45 జీపీలతో ఉండగా అందులో కేవలం రెవె న్యూపరంగా 33 మాత్రమే మీ సేవలో అప్డేట్ అయ్యాయని ఇంకా 12 జీపీలు అప్డేట్ కావాల్సి ఉందని దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈడియం వారు తీసుకుని నిర్ణయం పై ఆధారపడి ఉంటుందని తహసిల్దార్ రేణుక చావన్ తెలిపారు చరవాణిలో సంప్రదించగా స్పందించని ఈడీఎం గత రెండు రోజులుగా ఈడీఎం ను చరవన్లో సంప్రదించగా స్పందించడం లేదు. రికార్డు పరంగా 45 జీపీలు ఉన్న రెవెన్యూ పరంగా 33 జీపీలు ఉండడంతో కొత్తగా అంగన్వాడీ పోస్టులు భర్తీ కోసం దరఖాస్తు చేసుకునే వారు చాలా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ విషయంపై ఈడీఎం సంప్రదించగా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదు. ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్ళు మీసేవ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ బల్వంత్ మీ సేవలో ఎదురవుతున్న ఈ విషయం గురించి ఈడియం దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే సమస్య పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగిందని తెలిపారు. ఇది కేవలం ఒక మండలంలో నెలకొన్న సమస్య కాదు చాలా మండలాల్లో కూడా ఇలాంటి సమస్య ఉందని ప్రభుత్వం అన్నిటికీ కలిపి ఒక్కసారిగా అప్డేట్ చేస్తుంది కావచ్చు అని తెలిపారు దగ్గరుండి తాహసిల్దార్ తో ఫోన్ మాట్లాడించి అంగన్వాడి దరఖాస్తు చేయించుకున్నాం- మాజీ సర్పంచ్ ప్రేమ్ సింగ్ అంగన్వాడి పోస్టుల దరఖాస్తు ముగియడంతో మా గ్రామపంచాయతీ నూతనంగా ఏర్పడి మీ సేవ లో చూయించకపోవడంతో దుర్గం జిపిగా సర్టిఫికెట్ తీసుకుని అటు పై లొంక తండా కు కొత్తగా జిపి మంజూరైన అంగన్వాడి పోస్ట్ కు దరఖాస్తు చేసుకునేందుకు చివరికి ఎల్లారెడ్డి లో ఉండి తహసిల్దార్ తో మాట్లాడిస్తే అప్పుడు ఓకే చేశారని తెలిపారు.

# 10న జైల్ బరో కు వేలాదిగా తరలి రండి

**వీణవంక ఆగస్టు 8 (జనం సాక్షి)** వీణవంక నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని జైల్ బరోకు పిలుపునివ్వడం జరిగింది.ఈ నెల10 జైల్ భరో కు వీణవంక మండలం నుండి వేలాదిగా తల్లి రావాలని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ పిలుపునిచ్చారు. శనివారం వీణవంక మండల కేంద్రంలో జైలు భరో కార్యక్రమం కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు గా తీసుకురావడం జరిగింది.దీనివల్ల కార్మిక వర్గం నష్టపోతుంది.అదే విధంగా రైతంగానికి గిట్టుబాటు ధర ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుంది.పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ చట్టాన్ని తీసుకురావడం జరిగింది ఈ చట్టం లో 90% నిధులని 60% కుదించింది కార్మికులకు ఉపాధి కల్పించే బాధ్యతనుండి క్రమంగా తప్పుకునే విధంగా ఈ చట్టంలో ఉంది. దీనివలన గ్రామీణ పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతారు.స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం పేరుతో ఇతర దేశాల నుండి 32 రకాల



వస్తువులను దిగుమతి చేస్తూ ఈ దేశంలో రైతులకు నష్టం కలిగించే విధంగా ఈ ఒప్పందాల్ని నరేంద్ర మోడీ చేయడం జరిగింది.ఈ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా రైతులను కార్మికులను వ్యవసాయ కూలీలను ఐక్యం చేస్తూ సమరశీలమైన పోరాటాన్ని ఉధృతం చేసేందుకే ఈ జైలు భరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం కార్మిక చట్టాల అమలు కోసం అనేక దఫాల్గా పోరాటం చేసిన బీజేపీ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎక్కినట్టు వ్యవహరించిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఈ పోరాటం కొనసాగుతుందని ఇందులో వీణవంక మండలంలోని కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,దాసరపు వెంకటేష్ సిఐటియు కో కన్వీనర్ దాసరపు కొమురయ్య,దాసరపు మల్లయ్య,దాసరపు శంకర్,హామాలి సంఘం నాయకులు,కీర్తి శివ,ఆవుల రాజు,మద్రి రవి,రాజు నాగరాజు,ఓదెలు రాజేందరు,ఆర్.సాగర్,అయిల్ కుమారు,భద్రయ్య రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిపై దాడి బంగారు ఆభరణాల దోపిడీ



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 8,( జనం సాక్షి)**కరీంనగర్ శివాజీ నగర్ లో వృద్ధురాలిపై దాడి చేసి బంగారు ఆభరణాలు దోచుకున్న కేసును కరీంనగర్ త్రీటౌన్ పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. కిసాన్‌నగర్‌కు చెందిన మునుగొండ మధుకర్ అలియాస్ మధు (42)ను అరెస్టు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 7న మధ్యాహ్నం 2 గంటల సమయంలో మధు ముఖానికి మాస్క్ ధరించి శివాజీనగర్‌లోని జంగం రాజమ్మ ఇంట్లోకి ప్రవేశించాడు. ఆమె అరవకుండా అడ్డుకుని మెడలోని బంగారు గొలుసు, ఎడమ చెవికమ్మను బలవంతంగా లాక్కున్నాడు. బాధితురాలు ప్రతిఘటించడంతో ఆమె తలను గోడకు కొట్టి గాయపరిచాడు. అనంతరం దుస్తులు మార్చుకుని అక్కడి నుంచి పరారయ్యాడు.దోచుకున్న బంగారు ఆభరణాలను బజాజ్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి రూ.2.25 లక్షలు తన బ్యాంకు ఖాతాలో జమ చేసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, సాక్షుల సమాచారం, బ్యాంకు లావాదేవీలను విశ్లేషించి నిందితుడి కదలికలను గుర్తించారు. నేరం జరిగిన 24 గంటల్లోనే అతడిని అరెస్టు చేశారు. అతడి నుంచి నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం, మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.బాధితురాలికి కార్పొరేటర్ తక్షణ సాయం ఘటన విషయం తెలియగానే 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల--తంగేళ్ల కిరణ్‌కుమార్ (టిల్లు) సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన రాజమ్మను ఆస్పత్రికి తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. అనంతరం పోలీసు అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించి దర్యాప్తు వేగవంతం చేయడంలో సహకరించారు. నిందితుడిని పోలీసులు త్వరగా గుర్తించి అదుపులోకి తీసుకోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉంటున్న విషయాన్ని ముందుగానే తెలుసుకున్న నిందితుడు పథకం ప్రకారం నేరానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. తాకట్టు పెట్టిన ఆభరణాల స్వాధీనం, ఫైనాన్స్ సంస్థ రికార్డులు, సీసీటీవీ తదితర ఆధారాలపై దర్యాప్తు కొనసాగుతోంది. కేసును వేగంగా ఛేదించిన త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ జి. తిరుమల, ఎస్ఐ బి. చేరాలు, ఇతర పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాల విజయవంతానికి బీజేపీ



**గన్నేరువరం, ఆగస్టు 08 (జనంసాక్షి):**భారతీయ జనతా పార్టీ గన్నేరువరం మండల అధ్యక్షులు తిప్పర్తి నిఖేష్ అధ్యక్షతన శనివారం “హర్ ఘర్ తిరంగా -- తిరంగా యాత్ర” కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణకు సంబంధించి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సంగ నరేష్ హాజరై మాట్లాడారు.. ఆగస్టు 10 నుండి 15 వరకు నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఇంటిపై జాతీయ మువ్వన్నెల జెండా ఎగురవేసేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, తిరంగా యాత్రలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని యువత మహిళలు రైతులు అన్ని వర్గాల ప్రజలను ఈకార్యక్రమంలో భాగస్వాములను చేయాలని దేశభక్తిని చాటాలని తిరంగా జెండా ప్రతి ఇంటికి చేర్చాలని పిలుపునిచ్చారు. గన్నేరువరం మండలంలో తిరంగా జెండా లేని ఇల్లు లేకుండా ఉండాలని భవిష్యత్ తరాలకు తెలిసేలాగా చిన్న పిల్లలతో కలిసి ప్రతి ఇంటిపైన మూడు రంగుల జాతీయ జెండా ఆవిష్కరించాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా గన్నేరువరం బీజేపీ మండల అధ్యక్షులు తిప్పర్తి నిఖేష్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని చొప్పదండి పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి బూత్, ప్రతి వార్డు, ప్రతి ఇంటికి జాతీయ పతాకం చేరేలా పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గునుకుల కొండాపూర్ గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, మండల సీనియర్ నాయకులు ఎలేటి చంద్రారెడ్డి,బండి తిరుపతి, గన్నేరువరం 8 వార్డు సభ్యులు మచ్చ సాయి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శిలు బొమ్మాడి సురేందర్ రెడ్డి, పుల్లెల రాము, మండల కార్యదర్శులు సిహెచ్ చంద్రయ్య, బూట్ల సంపత్, నాయకులు మునిగంటి సత్తయ్య, పుల్లెల జగన్ మోహన్, రామకృష్ణారెడ్డి, , కార్యవర్గ సభ్యులు మునిగంటి లింగయ్య, జీల ఎల్లయ్య,బూత్ అధ్యక్షులు కొంకటి రవీందర్, విలాసారం రాయమల్లు, దానవేణి ప్రశాంత్,కర్ర శ్రీకాంత్, కూన ప్రశాంత్, జైపాల్ రెడ్డి,రాకేష్,ముఖేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ అభివృద్ధే లక్ష్యంగా వేముల ఉత్తమ పనితీరు

**భీంగల్, ఆగస్టు 8(జనం సాక్షి )**ఇటీవల పీపుల్స్ పల్స్, సౌత్ ఫస్ట్ సంస్థ వారు రాష్ట్రంలోని నియోజకవర్గాల వారిగా శాసనసభ్యుల పనితీరు,అభివృద్ధి, పలు అంశాలపై నిర్వహించిన సర్వేలో బాల్కొండ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి 5వ స్థానంలో నిలిచారు.2014 వ సంవత్సరంలో బీఆర్ఎస్ పార్టీ తరపున మొదటిసారి బాల్కొండ శాసనసభ్యునిగా ఎన్నికైన వేముల ప్రశాంత్ రెడ్డి, ఆ తరువాతి 2018,2023 అసెంబ్లీ ఎన్నికలలో వరుసగా గెలుపొంది హ్యాట్రిక్ విజయాలను నమోదు చేశారు.అలాగే గత పది సంవత్సరాలు అధికార పార్టీ,మూడు సంవత్సరాలు ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యునిగా ప్రజలకు సేవలు అందిస్తున్న వేముల, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలకవర్గంలో కీలక మంత్రిగా, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ గా పనిచేసి రాష్ట్ర స్థాయి ముఖ్య నేతగా గుర్తింపు పొందారు.స్థానిక ఎమ్మెల్యేగా ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ,13 సంవత్సరాలుగా బాల్కొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపి స్తున్నారు. తన సహజమైన మాటతీరుతో ప్రత్యర్థి పార్టీ నాయకులను సైతం ఆలోచింపచేసే వాక్ చాతుర్యం, నిరాడంభరత, నిర్మాణాత్మక విమర్శ, అవినీతికి దూరంగా ఉండటం ,హుందా రాజాకీయాలు చేయడం వంటి లక్షణాలు వేముల ప్రశాంత్ రెడ్డిని రాష్ట్రస్థాయి ముఖ్య నేతగా నిలబెట్టాయి.



## శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఆషాడ మాసం బోనాల వేడుక



**జమ్మికుంట, ఆగస్టు 08 (జనం సాక్షి):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఆషాడ మాసం బోనాల వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.సంప్రదాయ బద్ధంగా అలంకరించిన బోనాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో విద్యార్థులు,ఆచార్యులు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షులు ఆవల రాజిరెడ్డి, కార్యదర్శి శ్రీకాకుళ రాజేందర్, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, ప్రపంచకారిణి సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు, ఆచార్యులు,విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమం అనంతరం ఆషాడంలో ఆడపిల్లలకు ఇష్టమైనటువంటి గోరింటాకు పండుగను కూడా నిర్వహించారు.

## సీపీఐ ప్రచార జాతా ను జయప్రదం చేయండి

వాల్ పోస్టర్లు విడుదల చేసిన మండల సీపీఐ నాయకులు



**గన్నేరువరం, ఆగస్టు 08 (జనంసాక్షి):**సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడానికి నిర్వహిస్తున్న ప్రచార జాతా ఈనెల 10 న గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ కి వస్తుంది అని సిపిఐ నాయకులు శనివారం మండల కేంద్రం లో వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. ఈనెల 10 న వచ్చే సిపిఐ ప్రచార జాత ను అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతల అంజిరెడ్డి,మండల సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, సహాయ కార్యదర్శులు కూన మల్లయ్య, పిప్పల కనుకయ్య, గుండ్లపల్లి గ్రామ కార్యదర్శి బోయిని తిరుపతి, గన్నేరువరం కార్యదర్శి బోయిని మల్లయ్య, కళ్ళే రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



## కరీంనగర్ లొ ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**జమ్మికుంట,ఆగస్టు 08 (జనం సాక్షి):**సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాలు,రైతుల దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 10న కరీంనగర్‌లో నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ జమ్మికుంట మండల కమిటీ కార్యదర్శి జక్కుల రమేష్ ఒక ప్రకటనలొ కోరారు. ఈ సందర్భంగా జక్కుల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.అలాగే వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విద్యుత్ సంస్కరణలను వెంటనేఉపసంహరించుకోవాలని, కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులు, వ్యవసాయ కూలీల జీవనోపాధిని దెబ్బతీసే చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, కార్మికులు ఉపాధి భద్రత కోల్పోతున్నారని, వ్యవసాయ కూలీలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న కరీంనగర్‌లో జరిగే జైలు భరో కార్యక్రమంలో రైతులు, కార్మికులు,వ్యవసాయ కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక పంపాలని అయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్,వడ్లూరి కిషోర్,కన్నం సదానందం,రావుల ఓదెలు,కోక్కర్లమహేష్

## అపహరణ అక్రమ నిర్బంధం రూ.52 వేల దోపిడీ



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 8, ( జనం సాక్షి)**అపహరణ, అక్రమ నిర్బంధం, బెదిరింపులు, దోపిడీ కేసును కరీంనగర్ టూటౌన్ పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. నిందితులు బాధితుడిని ఇంటి వద్ద నుంచి మాయమాటలు చెప్పి కారులో ఎక్కించుకుని వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లారు. అక్కడ అతడిపై శారీరకంగా దాడి చేసి, ప్రాణహాని కలిగిస్తామని బెదిరించారు. అనంతరం బాధితుడి సెల్‌ఫోన్‌ను బలవంతంగా తీసుకుని ఫోన్‌పే, క్రెడిట్ కార్డుల ద్వారా మొత్తం రూ.52,009 నగదును అక్రమంగా తీసుకున్నారు. అనంతరం బాధితుడిని విడిచిపెట్టి, ఈ విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారంతో దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.అరెస్టయిన వారిలో అమ్మిగల్ల ప్రశాంత్ అలియాస్ శశి, అమ్మిగల్ల అంజయ్య అలియాస్ అంజి, కావంపల్లి శ్రావణ్‌కుమార్ ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.20 వేల నగదు, మూడు వివో మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన మహీంద్రా మారాజో కారు (టీఎస్07 యూహెచ్8451)ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసును వేగంగా ఛేదించిన టూటౌన్ సి ఐ సృజన్ రెడ్డి, పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు

## కామారెడ్డి జిల్లాలో మొబైల్ ఫోన్ల రికవరీకి ప్రత్యేక చర్యలు 994 ఫోన్లు స్వాధీనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా పోలీసు యంత్రాంగం పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర,ఐపీఎస్ గారి పర్యవేక్షణలో ప్రత్యేక సాంకేతిక బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తోంది.ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 1.59 కోట్ల విలువైన 994 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో కేవలం 20 రోజుల్లోనే 32 లక్షల విలువైన 200 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం విశేషం. గత ఏడాది కూడా సుమారు 3 కోట్ల విలువైన 1,834 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.జ ద్వారా 5,275 ఫోన్ల గుర్తింపు కేంద్ర ప్రభుత్వ పోర్టల్ ద్వారా కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 5,275 మొబైల్ ఫోన్లను గుర్తించి, సుమారు 8.44 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు అప్పగించారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే పోర్టల్‌లో నంబర్‌ను బ్లాక్ చేయడం ద్వారా ఫోన్ దుర్వినియోగాన్ని నిరోధించవచ్చని పోలీసులు సూచిస్తున్నారు.ప్రత్యేక సాంకేతిక బృందం




ఏర్పాటుబాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ బాలరాజు, ఐదుగురు కానిస్టేబుళ్లతో ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం ప్రతి నెల సగటున 150కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని పెంచుతోంది.ఫోన్ పోయిన వెంటనే ఏం చేయాలి మొబైల్ ఫోన్ పోయినప్పుడు ప్రజలు ఆందోళన చెందకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. అనంతరం సిమ్ కార్డును బ్లాక్ చేయడంతో పాటు జజు పోర్టల్‌లో ఫోన్ ×వీజు× నంబర్‌ను బ్లాక్ చేయాలి. పోయిన ఫోన్ ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున అను మానాస్పద కాల్స్, లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 8712686114)ను సంప్రదించవచ్చని పోలీసులు తెలిపారు.

## మోడల్ స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**సిరికొండ ఆగస్టు 8(జనం సాక్షి )** పి ఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల సిరికొండ లో బోనాల పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.పిఎంశ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈవేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో పాటు బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో వేడుకలను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బోనాలను సమర్పిస్తూ శ్రీ మహాకాళి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలంగాణ జానపద కళలు, సంప్రదాయాలను



ప్రతిబింబించేలా విద్యార్థుల ప్రదర్శనలు సాగాయి.ఈ కార్యక్రమానికి పాఠశాల మరియు కళాశాల విద్యార్థినిలు, పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. పాఠశాల ప్రాంగణం భక్తి, సాంస్కృతిక సందడితో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సౌమిత్రి, హేమలత ,సాయన్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తడగొండలో డ్రోన్ ప్రదర్శన

**బోయినపల్లి ఆగస్టు 08(జనంసాక్షి)**సిరిసిల్ల బి.జె.ఆర్. వ్యవసాయ కళాశాల తుది సంవత్సరం విద్యార్థులు ఆర్ఏడబ్ల్యూఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బోయినపల్లి మండలం తడగొండలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పీఆర్ఏ) కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా డ్రోన్ ప్రదర్శన చేపట్టి రైతులకు అవగాహన కల్పించారు.విద్యార్థినులు సాయి చందన, శ్రీనివేదిత, కిరణ్ స్వాత్మిక, వర్షిణి, నిరంజన రైతులతో కలిసి సోషల్ మ్యాపింగ్, రీసోర్స్ మ్యాపింగ్, ప్రాబ్లమ్ మ్యాట్రిక్స్ ద్వారా గ్రామంలోని వ్యవసాయ సమస్యలను గుర్తించారు. అనంతరం వ్యవసాయంలో డ్రోన్ వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు.పంటలకు మందుల పిచికారీ, పంట ఆరోగ్య పరిశీలన, వ్యవసాయ వనరుల నిర్వహణలో డ్రోన్ల వినియోగాన్ని విద్యార్థులు రైతులకు వివరించారు. డ్రోన్ల ద్వారా



సమయం, పెట్టుబడి, శ్రమను ఆదా చేసుకోవచ్చని తెలిపారు.కార్యక్రమంలో టీఆర్‌వీకే కోఆర్డినేటర్ డా. ఆర్. సాయి కుమార్, సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ వెంకటేష్, గుడి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు. డ్రోన్ ప్రదర్శన రైతులను ఆకట్టుకుంది. విద్యార్థుల చొరవను గ్రామ పెద్దలు అభినందించారు

## భిక్కనూరు సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



భిక్కనూరు ఆగస్టు 08 (జనం సాక్షి):భిక్కనూరు మండల కేంద్రంలో గల ప్రైవేట్ విద్యా సంస్థ సిద్ధార్థ విద్యాలయంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచే ఆషాఢ మాసం బోనాల పండుగలు ఘనంగా నిర్వహించారు ,ఈసందర్భంగా విద్యార్థులు విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకుని పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణంతో కళకళలాడగా, విద్యార్థులు పోతరాజుల విన్యాసాలతో గ్రామ దేవతలకు అలంకరించిన బోనాలు డప్పు చప్పుళ్ళతో గ్రామంలోని పురవీధుల గుండా డీజే సౌండ్ సిస్టంతో అమ్మవారు పాటలతో ప్రత్యేక అలంకరణతో విద్యార్థులు అలంకరించిన విన్యాసాలతో గ్రామంలోని మల్లన్న దేవాలయానికి ,మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించారు, ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలందరూ సుఖిక్షంగా ఉండాలని కోరుకున్నారు, ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్, ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యాయులు ముదాంబాబు,కల్పన, శైలజ,స్వర్ణలత,సవిత, దివ్య, శ్రీవాణి, భవాని పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో అండగా సీఎం సహాయనిధి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 8( జనం సాక్షి ):నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన లికంటేకర్ హుస్సేన్ అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.1.5 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో రూ.1.5 లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధితులకు లిడిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మిడ్‌మానేరు వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యం



బోయినపల్లి ఆగస్టు 08 (జనం సాక్షి )రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక వద్ద మిడ్‌మానేరు వంతెన సమీపంలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండగా, మృతుడు షర్టు, ప్యాంటు ధరించి ఉన్నాడు. వయసు సుమారు 45 నుంచి 50 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు .మృతదేహాన్ని బంధువులు లేదా పరిచయస్తులు గుర్తిస్తే బోయినపల్లి పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# బోధన్ వంద స్తంభాల గుడిని పునరుద్ధరించాలి



బోధన్, ఆగస్టు 8 (జనంసాక్షి) : చారిత్రాత్మకమైన బోధన్ ఇంద్ర నారాయణ స్వామి ఆలయం (వంద స్తంభాల గుడి) ని ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించి, భక్తులకు పూజలు చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ ఛత్రపతి యువజన సంఘం అధ్యక్షులు, న్యాయవాది అడ్లూరి శ్రీనివాస్ ప్రభుత్వానికి లీగల్ నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన ఇంద్ర నారాయణ స్వామి ఆలయాన్ని పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని అడ్లూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆలయానికి సంబంధించిన పురాతన శిల్పకళ, శిలా సంపద, నిర్మాణ అవశేషాలను సంరక్షించి, ఆలయాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఆలయానికి 1 ఎకరం 20 గుంటల విస్తీర్ణం ఉన్నట్లు పేర్కొంటూ, ఆలయ పరిధిలోని స్థలాన్ని పరిరక్షించి, ఎటువంటి ఆక్రమణలు లేదా నిర్మాణాలకు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, ఆలయాన్ని ప్రభుత్వం దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకొని, ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి, నిర్వహణకు శాశ్వత చర్యలు చేపట్టాలని కోరారు. చారిత్రాత్మక దేవాలయాల శిల్పకళ, వాస్తుశిల్పం, హిందూ ధార్మిక మరియు సాంస్కృతిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ అంశంపై గత నెల 21వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పురావస్తు శాఖ డైరెక్టర్, దేవాదాయ శాఖ కార్యదర్శి, నిజామాబాద్ జిల్లా కలెక్టర్, బోధన్ ఆర్డీవో, బోధన్ తహసీల్దార్, బోధన్ మున్సిపల్ కమిషనర్ తదితర సంబంధిత అధికారులకు లీగల్ నోటీసులు అందజేసినట్లు అడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సానుకూలంగా పరిగణించి, చారిత్రాత్మక ఆలయ పరిరక్షణకు తక్షణమే చర్యలు చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బోధన్ ప్రజలతో పాటు మెజారిటీ హిందూ భక్తుల మనోభావాలను ప్రభుత్వం గౌరవించి, ఆలయ పునరుద్ధరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత. భవిష్యత్ తరాలకు మన చారిత్రక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందించాలంటే ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని అడ్లూరి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి, అశోక్ గౌడ్, గోపి కిషన్, రాజులదేవి పవన్, పెర్క వెంకటేష్, కందికట్ల వాసు, దుర్గా ప్రసాద్, గౌతమ్, బూమేష్, నిమ్మ శ్రీనివాస్, శివరాజ్, శ్రీకాంత్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గని కార్మికుల జీతాల పెంపు కోసం 12 వేతన కమిటిని వెంటనే ఏర్పాటు చేయాలి




గోదావరిఖని ఆగస్టు 8, జనంసాక్షి :దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ బొగ్గు పరిశ్రమల్లో పని చేస్తున్న బొగ్గు గని కార్మికులకు , ఉద్యోగులకు జీతాలు, అలవెన్సుల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే 12వ వేజ్ బోర్డు కమిటీని వెంటనే నియమించాలని, బొగ్గు పరిశ్రమల్లో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయొద్దని డిమాండ్ చేస్తూ ఆగస్టు 10న దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జాతీయ సంఘాల నాయకులు తెలిపారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసి రెడ్డి సీతారామయ్య, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి, ఐఎన్టీయుసి నాయకులు గద్దం క్రిష్ణ లు మాట్లాడారు. బొగ్గు పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుల కు జూలై 1 నుంచి 12వ వేతన కాల పరిమితి మొదలైందని కానీ ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం కమిటీ వేయ లేదని వారు ఆరోపించారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో 51 శాతం ఓట్లు ఏ సంఘానికి రాకుంటే అధికారులే కమిషన్ ఏర్పాటు చేసి వారికి నచ్చినట్లుగా వేతనాల పెంపు చేపడుతారన్నారు. దీంతో కార్మిక వర్గం తీవ్ర అన్యాయానికి గురవుతుందని పేర్కొన్నారు. కనుక దేశ వ్యాప్తంగా అన్ని బొగ్గు గనుల్లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర బొగ్గు గని కార్మిక సంఘాలు నిర్ణయించాయని, అందులో భాగంగా ఈ నెల 10 న సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, కనుక కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ఏఐటియుసి బ్రాంచి నాయకులు దాసరి శ్రీనివాస్, బిట్టి వెంకటేశ్వర్లు, ఏ.వి.ఎస్ ప్రకాశ్, రాజేశ్వర్ రావు, దేవయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, ఆయా కార్మిక సంఘాల నాయకులు సిఐటియు నుంచి శివరాం రెడ్డి, రాజమౌళి, నరహరి రావు, ప్రవీణ్, ఐఎన్టీయుసి నుంచి వెంకటేశ్వర్లు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడులు




**కరీంనగర్ రూరల్, ఆగస్టు 08, ( జనం సాక్షి)**అక్రమ ఇసుక రవాణాపై కరీంనగర్ రూరల్ పోలీసులు కొరడా ఝుళిపించారు. గోపాల్‌పూర్, గుంటూరుపల్లి గ్రామాలతో పాటు బైపాస్‌లోని జియో పెట్రోల్ బంక్ సమీపంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం బేతి సునీల్‌రెడ్డి, కొత్తూరి కుమార్, కొత్తూరి ఆంజనేయులు, పోస్టు గణేష్, గడిప్ర బాలయ్యలు సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలించి కరీంనగర్‌లో అధిక ధరకు విక్రయించేందుకు తీసుకువస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దీంతో ఐదు ట్రాక్టర్లను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకుని నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.నిందితులపై కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను తదుపరి చర్యల కోసం కోర్టులో డిపాజిట్ చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను కూడా కోర్టులో హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు. గతంలోనూ గొల్లపల్లి మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలించిన వారిపై పలుమార్లు కేసులు నమోదు చేశామని, కొందరిపై హిస్టరీ షీట్లు కూడా తెరిచినట్లు పోలీసులు వెల్లడించారు.అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. పదేపదే అక్రమ రవాణాకు పాల్పడుతూ పట్టుబడే వారిపై నిబంధనల మేరకు రౌడీషీట్, పీడీ యాక్ట్ తదితర కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఉచిత బస్సులో మహిళలకు ఇబ్బంది




**ముస్తాబాద్ ఆగస్టు 8 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం బిజెపి మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ బస్సు లీజ్ కు తీసుకొని ప్రాణాలతో చాలగటం ఆవునూర్ గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో అప్పిరియాల్ పార్క్ లో పని చేసే మహిళలను నిబంధనలకు విరుద్ధంగా బస్సు లో తరలిస్తాజున్నారని బస్సు అపి మహిళకు భద్రత దృష్ట బస్సు లో 55 మంది కెపాసిటీ ఉండగా 150 మందిని ముస్తాబాద్, నామాపూర్, గూడెం, ఆవునూర్ తుర్కపల్లి గ్రామాల్లో కలిపి 150 మందిని ఒకే బస్సు లో తరలించడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం అని ఈ రోజు ఆవునూర్ గ్రామ అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు కలిసి బస్సు ఆపి హెచ్చరించారు ఈ పరిస్థితి పునరావృతం కాకుండా చూసుకోవాలని అదనపు బస్సులు కేటాయించి మహిళలు సురక్షితంగా చేరుకునేల చర్యలు తీసుకోవాలని బస్సు యాజమాన్యాన్ని హెచ్చరించారు. బిజెపి మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్. ఈ కార్యక్రమంలో లో బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్, బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నాల పద్మారెడ్డి, దాసరి విశ్వనాథ్,కుమ్మరి అంజయ్య కనమెని శ్రీనివాస్ రెడ్డి,బోయిని రవి, పిట్ల రాజు, నక్కదాసరి దేవరాజు,నక్కల సుధాకర్ రెడ్డి,నక్కల మస్కట్ మల్లారెడ్డి పిట్ల చంద్రయ్య నరేష్,గంగాడి శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దలు ఉన్నారు.

# రోడ్డును బాగు చేసేవారేరి

- పంటలు మునుగుతున్నా పట్టించుకోరా
- పేరుకే పెద్ద రహదారి
- రైతుల పంటలకు తప్పని నీటి ముప్పు
- టోల్ వసూళ్లపై ఉన్న శ్రద్ధ రోడ్ల నిర్వహణపై లేదా

**సదాశివనగర్, ఆగస్టు8 (జనంసాక్షి)** ప్రధాన రహదారులను సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు రహదారుల పక్కన ఉన్న డ్రైనేజీ, సర్వీస్ రోడ్లను సైతం నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత సంస్థలపై ఉందని బీఆర్ఎస్ పార్టీ సదాశివనగర్ మండల అధ్యక్షుడు కాలాలి సాయగౌడ్ అన్నారు. అడ్లూర్ ఎల్లారెడ్డి రోడ్డుపై నీరు నిలిచి, రహదారి పక్కన సాగు చేస్తున్న పంట పొలాలు మునుగుతున్నా నవయుగ కంపెనీ కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గుంత తెరవకపోవడంతో నిలిచిపోతున్న నీరురోడ్డు పక్కనే ఉన్న గుంతను తెరవకపోవడంతో వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక రోడ్డుపై, పంట పొలాల్లోకి చేరుతోందని సాయగౌడ్ తెలిపారు. దీంతో రహదారిపై ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటు రైతులు పంటలు మునిగి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ప్రధాన రహదారిపై పూడుకుపోయిన మట్టిని తొలగిస్తామని నవయుగ కంపెనీ సిబ్బంది హామీ ఇచ్చినా ఏడాది గడిచినా పనులు చేపట్టకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.టోల్ వసూళ్లపై ఉన్న శ్రద్ధ రోడ్లపై చూపాలిప్రధాన రహదారి నిర్వహణ, టోల్ వసూళ్లపై చూపుతున్న శ్రద్ధ రహదారి పక్కన ఉన్న సర్వీస్ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థపై కూడా చూపాలని సాయగౌడ్ డిమాండ్ చేశారు. రోడ్ల అభివృద్ధి పేరుతో టోల్ వసూలు చేస్తున్న సంస్థ రైతులు, ప్రయాణికుల ఇబ్బందులను కూడా దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.పంటలు మునిగి రైతుల అవస్థలుహైవే పక్కన వ్యవసాయం చేస్తున్న పయ్యావుల నర్సింలు, పయ్యావుల రాజేశ్వర్, పయ్యావుల లింగమయ్య, పయ్యావుల శ్రీనివాస్, పయ్యావుల జగదీశ్వర్, పయ్యావుల రవి, పయ్యావుల వెంకట్ రాములు, పయ్యావుల నరేందర్, పైడి రమేష్, పైడి సురేందర్ తదితర రైతులు నీటి నిల్వల కారణంగా పంటలు మునిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు .స్పందించకపోతే టోల్‌గేట్ ముట్టడిస్తాం ఇప్పటికైనా నవయుగ కంపెనీ సిబ్బంది స్పందించి రోడ్డు పక్కన నీరు నిలవకుండా గుంతలను తెరిచి, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి, సర్వీస్ రోడ్లను బాగు చేయాలని సాయగౌడ్ డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించ చకపోతే రైతులు, ప్రజలతో కలిసి టోల్‌గేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మోస్రా శ్రీకాంత్‌రెడ్డి, చాకలి లింగం తదితరులు పాల్గొన్నారు.



# డబ్బులు రాష్ట్రానివి డబ్బా బీజేపీది

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 8 (జనంసాక్షి) :** కరీంనగర్ లో అభివృద్ధి పనులన్నీ కేంద్రం నిధులతోనే జరుగుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక సుడా మాజీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులలో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ 50 కోట్లలో మొత్తం నేషనల్ హౌసింగ్ బ్యాంక్ కు రుణం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని అందులో కేంద్రందీ ఒక్క రూపాయి వాటా లేదని, అర్బన్ చాలెంజ్ ఫండ్ 840 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వం 210 కోట్లు ఇవ్వగా హడ్కో రుణం 420 కోట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని కేవలం 25 శాతం వాటా 210 కోట్లు మాత్రమే కేంద్రం ఇస్తుందని మొత్తం 840 కోట్లు కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లు పదే పదే ప్రచారం చేసుకుంటున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. స్మార్ట్ సిటీ బ్యాలన్స్ 140 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వ వాటా 70 కోట్లు జమ చేసిందని కేంద్ర ప్రభుత్వ వాటా 70 కోట్లు ఇవ్వకుండా మొండి చేయి చూపిందని వీటన్నింటి పై బండి సంజయ్ కుమార్ చర్చకు సిద్ధమా? అని నరేందర్ రెడ్డి సవాల్ విసిరారు. యుఐడిఎఫ్ మార్గదర్శకాల కాపీని బండి సంజయ్ కి ఇస్తానని, తన కార్యాలయానికి వస్తే కేంద్ర బలగాలతో అడ్డుకునే ప్రయత్నం చేస్తారేమో అని, అందుకే వాటిని పోస్టులో పంపిస్తానని తెలిపారు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే మొత్తం తామే అభివృద్ధి చేసుకుంటున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. గతంలో ఐదేళ్లపాటు బీఆర్ఎస్ లో ఉన్న ఓ నేతతో తిరిగి తనను విమర్శించడానికి ప్రయత్నిస్తే కుదరదని, గత ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్ కు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదు అంటూ విమర్శించిన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. యుసిఎఫ్ కింద మొదటి విడత ఎంపికలో కరీంనగర్ ఉండేట్టు కృషి చేయడాన్ని తాము అభినందిస్తున్నామని, కానీ మొత్తం నిధులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పటాన్ని ఖండిస్తున్నామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, కార్పొరేటర్లు వరాల ఁ కుమార్, ఖలీల్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆదివారహస్వామి జయంతోత్సవాలు విజయవంతం చేయాలి

కమాన్‌పూర్ ఆగస్టు 08, (జనంసాక్షి ): పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలో స్వయంభూ శ్రీ ఆదివరాహస్వామి జయంతోత్సవాలను ఈనెల 23 నుంచి 26వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంతారెడ్డి, ప్రధాన అర్చకులు వరప్రసాదాచార్యులు కోరారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి క్షేత్రం వద్ద శనివారం స్వామి వారి జయంతోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. 23న విష్ణుసహస్రనామ పారాయణం, అంకురార్పణ, రక్షాబంధనం, మృత్సం గ్రహణం, 24న నిత్యాభిషేకం, గోపూజ, ఆదివరాహ హోమం చేపడతామన్నారు. 25న స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తా మన్నారు. 26న జయంతి సందర్భంగా అష్టోత్తర శతనామావళి, 108 కలశాలతో అభిషేకం, పూర్ణాహుతి కార్యక్ర మాలు ఉంటాయన్నారు. తెలంగాణ తోపాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండటంతో ఏర్పాట్లు చేస్తున్నా మని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పాల్గొన్నారు.

